ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003
ఉదయం ★ ★
Regd A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: కె. ఆర్. నందగోపాల్

110176

మధ్యయుగానికి చెందిన త్మామ శాసనాలు

రాయహార్ అక్టోబరు 4 ఇక్కడి మహంత్ ఘనిదాస్ స్మారక చిత్రపటం నిలయంవారు దుర్గ్ జిల్లాలోని కాపేరా గ్రామంలోని భూమిని దున్నేటప్పుడు ఒక రైతుకు దొరికిన రెండు తామ్రశాసనాలు వశంచేసుకున్నారు ఇవి మధ్యయుగానికి చెందిన శవర్దావంశానికి చెందినవి

Estd 1939
A-1 Dry-Cleaners
KINGSWAY Phone No [illegible] MARREDPALLY Phone No [illegible]
మీ ఖరీదైన అధునాతన దుస్తులకు
కోబలిచి, చిరకాలం మనే లా చేస్తాము
డ్రైక్లీనింగ్‌లో 23 సంవత్సరాల అనుభవగలది
అర్జంటుగా కావలసిన వారికి సకాలంలో వారి దుస్తులను ఇవ్వగలము
డ్రైక్లీనింగ్, డయింగ్, డార్నింగ్‌లకు ఒకే ఒక కేంద్రం

సంపుటి: 2 సంచిక: 4 ★ సికిందరాబాద్, 5-10-1961 గురువారం ★ 4 పేజీలు · 7 నయా పైసలు

ఎన్నికల ప్రణాళికకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆమోదముద్ర

"అశేష భారత ప్రజా సంక్షేమ సాధనోపకరణ"గా ప్రధాని నెహ్రూ అభివర్ణన

రాబోయే కాంగ్రెస్ మహాసభ

పాట్నాలో జనవరి 4-7 తేదీలలో

మధుర అక్టోబరు 4

అఖిల భారత కాంగ్రెస్ పక్ష సమావేశం పాట్నాలో వచ్చే ఏడు జనవరి నాలుగు నుండి తేదీల మధ్య జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

గంగానది వరదలవల్ల కాంగ్రెస్ సమావేశ జరిగే స్థలం మార్పుకు లోనైన దున సమావేశాన్ని కాన్పూర్‌లోనా బీహార్‌కాంగ్రెస్ కార్యకర్తలు లోన ఏదయం పాట్నాకు విడికమే

ప్రధానినెహ్రూ మీనాక్షి దేవాలయ సందర్శన

మధుర అక్టోబర్ 4

ప్రాచీన 1వ శతాబ్దపు కళాఖండాన్నికి ఖర్చు విలువైన మీనాక్షి దేవాలయాన్ని తిలకించి ప్రధాని నెహ్రూ సందర్శించారు. ప్రధాని నెహ్రూ సంక్షేమంలో బాధ్యతగా దేవాలయం ప్రతిష్ఠ నిలిచింది ఆయన వెంట ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ కూడా శ్రీ నెహ్రూ సందర్శించారు.

శ్రీ కామరాజ్ నాడార్ దేవాలయాన్ని గురించి వివరాలు వివరించారు

ఆరుగంటల చర్చ అనంతరం సవరణల ఉపసంహరణ, త్రోసివేత

మధురై, అక్టోబరు 4

ఆరుగంటల చర్చ అనంతరం, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను నేడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదించింది

కమిటీ సమావేశంలో శ్రీ ధేబర్ ప్రవేశ పెట్టిన యీ ప్రణాళికకు పట్టిన అనేక సవరణలను ప్రతిపాదకులు పలువురు ఉపసంహరించుకోవటం ఓటింగ్ జరిగిన సందర్భాలలో సవరణలన్నీ వీగిపోవటమూ జరిగింది

అతి స్వల్పమైన పద ప్రయోగ సంబంధమైన సవరణలను మాత్రమే అమోదిస్తూ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను దాదాపు యథాతథంగా ఏ ఐ సి సి లో ఆమోదించటం జరిగింది

ఎన్నికల ప్రణాళికను ఆమోదించిన వెంటనే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తొలిబాటి సమావేశం ముగిసింది తిరిగి రేపు ఉదయం గం 9 లకు సమావేశం ప్రారంభమౌతుంది

ఈ ఎన్నికల ప్రణాళికపై జరిగిన చర్చలో శ్రీమతి ఇందిరాగాంధీ పేజీ గోవిందదాస్ (మ, ప్ర) శ్రీమతి పాపి పాత్ బీబీ (కేరళ) రఘువాదసింగ్ (యు పి,) వాగన్ గాడ్ (మైసూరు) పి కక్కన్ (మద్రాస్‌మంత్రి) రామకృష్ణ (పంజాబ్) కాల్లే (మైసూర్) శ్రీమతి సావిత్రినిగం పడిలాల్ లల్లూభాయి (గుజరాత్) పి జి పరాశర్ (మ ప్ర) రాధేలాల్ వ్యాస్ (మ ప్ర) తిరుమలరావు (ఆ ప్ర) హెచ్ సి అస్సిన్(కేరళ) రాంపాహేస్రీ తివారీ (మ ప్ర) ప్రకాశ్‌చంద్రసేఠ్ (మ ప్ర) శ్రీమతిపుష్పాతాండారామన్ (కేరళ) రాజ్‌బోజ్ (మహారాష్ట్ర) ఏ పి జైన్ (యు పి) గారలు యీ చర్చలో పాల్గొన్నారు

ప్రజాసంక్షేమ సాధనోపకరణం

ప్రధానినెహ్రూ అభివర్ణన

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను అఖిలభారత కాంగ్రెస్ కమిటి ఆమోదించాలని శిఫారసు చేసూ నేటి ఏ ఐ సి సి లో ప్రధాని నెహ్రూ పాల్గొనగా పాల్గొంటారని వార్తలు వెలువడ్డాయి. వారు తన ప్రసంగంలో ఎన్నికల ప్రణాళికను 41 కోట్ల భారతప్రజల సంక్షేమ సాధనోపకరణంగా అభివర్ణించారు కేవలం ఎన్నికలలో విజయం సాధించుటకే గాక ప్రజలలో పరిజ్ఞానంను ప్రబోధించే మహాసాధనగా వారు అభివర్ణించారు

ప్రజాస్వామికపద్ధతిలో ప్రణాళికాబద్ధమైన ప్రగతి సాధనకు ప్రపంచంలో కెల్లా మొట్టమొదటిసారిగా భారతదేశం ప్రారంభించిందన్నారు మనము చేపట్టిన యీ గురుతర మార్గం అద్వితీయ మైనదనీ మహోజ్జ్వలమైనదనీ వారన్నారు "ప్రపంచం అంతా మన యీ ప్రజాస్వామిక ప్రణాళికా ప్రయోగాన్ని అత్యంతాసక్తితో పరికిస్తున్నది గత కొలది సంవత్సరాల అనుభవమును బట్టి మనం ప్రజాస్వామిక ప్రవాహంలో ప్రణాళికాయుతప్రగతిని సాధించగలమనే విశ్వాసాన్ని కలిగించగల్గామనే నా అభిప్రాయం" అన్నారు

మన మార్గం అత్యంతక్లిష్టమైనది విజయ సాధనకు చాలాకాలం పడుతుంది ఐతే ఎంతకాలం పడుతుందనేది మాత్రం నిశ్చయించి చెప్పలేము నాల్గవ పంచవర్ష ప్రణాళికా అవధికు కష్టములు మూడు అనే అవరోధం మీదనుంచి జయప్రదంగా దాటి రాగలమనే తలుస్తాను అన్నారు.

అప్పటికి గూడా యింకా అనేక అవరోధాలు కష్టాలు ఎదుర్కోవలసియే వుంటుంది కాని పెద్ద అవరోధాలను అనాటికి అధిగమించగలమని యేనా విశ్వాసం" అన్నారు శ్రీ నెహ్రూ

ఎన్నికల ప్రణాళికకు వచ్చిన అనేక సవరణలను ప్రస్తావించి యీ ఎన్నికల ప్రణాళికలో జేరదగిన అంశాలింకా అనేకంవున్నాయి జేర్చవచ్చును కానీ ఉన్న సమస్యలన్నింటినీ యీ ప్రణాళికలో జేర్చుకుంటేనే మనం ముందుకు ఒక్క అడుగుగూడా కేయలేక అరణ్యంలో తారటాడ వలసి వస్తుందన్నారు

మనం దారిద్ర్యం మీద బహుముఖమైన పోరు ప్రారంభించాం మధ్యతరగతి సంఘర్షణలతో సతమతంగాక యీ మహా సంగ్రామం విజయమే లక్ష్యంగా ముందుజపేయవలసి యున్నది అయితే ఇన్ని విషయాలను వదలి కేవలం తప్పులోడు అన్నారు అదీగా ఎన్నికల ప్రణాళిక శాస్త్రీకతను ఆధారం చేసుకొని వుండాలి గాని అరచేతి వైకుంఠం చూపిడిగా వుండరాదు అన్నారు శ్రీ నెహ్రూ ఇతర పార్టీలవారు బాధ తారతమ్యంగా గొప్ప గొప్ప ఆశలు చూపుచున్నారు కాని కాంగ్రెస్ మాత్రం అలాంటి అడి కారు వాగ్దానాలను తమకు అప్పగించాలని కోరుతున్న విజ్ఞాపన పత్రం కాదని అన్నారు

కాంగ్రెస్ కార్యకర్తల ప్రధాన కర్తవ్యం

ఎన్నికల ప్రణాళిక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ధేబర్ ప్రసంగం

మధుర, అక్టోబర్ 4

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు చేయవలసిన పని కేవలం ప్రజలవద్దకువెళ్ళి తమను బలపరచాలని కోరటం మాత్రమే కాదని, భారతదేశంలో ఏవి నూతన జీవన వ్యవస్థను నెలకొల్పాలని మనం ఆకాంక్షిస్తున్నామో దాని స్వరూప స్వభావాలను వివరించటం వారి ప్రధాన కర్తవ్యం కాగలదని శ్రీయుత యస్. ధేబర్ నేడిక్కడ అన్నారు

పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను ప్రతిపాదిస్తూ శ్రీ యు ఎస్ ధేబర్ అరేళ్ల క్రితం ఈ రాష్ట్రంలోనే కాంగ్రెస్ అవడిలో జరిపిన సమావేశంలో సమాజాన్ని, పునర్నిర్మించటానికి బాధ్యతను చేపట్టినది ఇదొక వివాదంగా మాత్రమే మిగిలిపోకుండా మాడవలసిన బాధ్యత కాంగ్రెస్ వాదులందరిపైనా ఉన్నది

"ఈ ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు ప్రజల వద్దకు ఈ సోపలిను వ్యవస్థా సమాజ నిర్మాణాలతో మాత్రమే వెళ్లక దాని స్వరూప భావాలేమిటో వివరించాలని మేం కోరుతున్నాం" అని అన్నారు శ్రీ ధేబర్

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో ముఖ్య అంశాలను వివరిస్తూ శ్రీ ధేబర్ ముసాయిదాలో పాత విషయాలనే తిరిగి వల్లెవేయటం జరిగినప్పటికి దేశం ఏ పనులను పూర్తి చేయవలసి ఉన్నదో వాటికి ఇది ప్రాముఖ్యం ఇచ్చిందన్నారు సోపలిను వ్యవస్థపై సమాజాన్ని పునర్నిర్మిస్తామన్న మనలక్ష్యం నినాదమాత్రం గానే ఉండిపోరాదని అనుకొన్నట్లయితే ఈ ముసాయిదాలో పేర్కొన్న కతతులలో మనం కపపడినవిధే అవుతుంది అన్నారు

ఈ ముసాయిదాలో తృప్తిపడ్డ ప్రణాళికా లక్ష్యాలను సాధించగలమని మనం హామీ ఇస్తున్నాం

ఇది కేవలం ఎవరులు సంపాదించటానికి సంబంధించిన సమస్య కాదు ఉత్సాహంతో కష్టపడి పని చేయటానికి అనువైన వాతావరణాన్ని దేశంలో కల్పించవలసి ఉంటుంది అన్నారాయన

ఎన్నికలను ఎదో విధంగా అధికారాన్ని నిలబెటుకొన సాధనంగా పరిగణించరాదని శ్రీ ధేబర్ అన్నారు ప్రాజాస్వామిక వ్యవస్థలో ప్రజల అభిమానాన్ని చూరగొన్న పార్టీ అధికారంలోకి రావటం అనేది సహజమైన విషయమే అయితే దేశభవిష్యన్నిర్మాణ కృషిలో జన సామాన్యం నిర్వహించవలసిన పాత్రలను వారికి తెలియపరచటం ముఖ్యం అని అయిన అన్నారు

ఈ సందేశాన్ని ప్రజలవద్దకు తీసుకొని వెళ్లటంలో కాంగ్రెస్ వాదులు బాలా గొప్ప బాధ్యతను నిర్వహించవలసి ఉన్నది ఇది వారు నిర్వర్తించవలసిన నైతిక బాధ్యత మన దేశంలో ప్రజాస్వామికం బాలాభాగం స్థిరపడినట్లు నిరక్షరాస్యులు అందువల్ల యీ ముసాయిదా లక్ష్యంఏమిటి దానిని సాధించటానికి కాంగ్రెస్ ఎంచేయనున్నదీ వారికి వివరించి చెప్పటం అవసరం

తీర్మానాన్ని బలపరుస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ఈ ముసాయిదా తమలో విశ్వాసాన్ని ప్రకటించాలని మరో బరువైన అధికార బాధ్యతలను తమకు అప్పగించాలని కోరుతున్న విజ్ఞాపన పత్రం కాదని అన్నారు

ముసాయిదా

ప్రధాని నెహ్రూ ఆవేదన

మధుర అక్టోబరు 4

మురికి కూపాలలో ప్రజలు నివసించేకంటే గాలి వెలుతురు యథేచ్ఛగా పోకి చెటు నీడన కొంతకాలం పాటు కాలక్షేపం చేయటమే మంచిదని ప్రధాని నెహ్రూ హితవొసంగారు

మురికి పేటలను బాగుచేయడానికి పథకం మారం ఆ మురికి కూపాలను అగ్నికి ఆహుతి చేయడమే కాగల దన్నారు శ్రీ నెహ్రూ

మురికి పేటల నిర్మూలనోద్యమానికి స్వప్రయోజన పరంగా రేతిరని అవరోధం అని శ్రీ నెహ్రూ విమర్శించారు ఈ కారణానే ఢిల్లీలో మురికి పేటలను బాగు పరచటం తనవల కాలేదన్నారు

అలీఘర్‌లో 125 మంది అరెస్టు

పరిస్థితి పరిశీలనకు నేడే కేంద్రమంత్రుల రాక

లక్నో అక్టోబరు 4

నిన్నటిదినం అలీఘర్‌లో జరిగిన అల్లరుల సందర్భంగా ఇంతవరకు 125 మందిని పోలీసు వారు అరెస్టయిన వారిలో తుపాకిదొంగ ఒకడు నగరంలో ప్రశాంత పరిస్థితి నెలకొన్నందున యీ మధ్యాహ్నం గం 11 లకు రెండు గంటలపాటు కర్ఫ్యూ నిబంధన సడలించారు

రాష్ట్రీ సాయుధ బలగాలకు చెందిన పేడు కంపెనీలు పట్టణంలో నిర్విరామంగా గస్తీ తిరుగుతున్నాయన్నారు

అలీఘర్ పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ దాతార్ రేపు అక్కడకు వెళ్ళనున్నారు వారివెంట కేంద్ర విద్యామంత్రి శ్రీ కాలీ మంత్రి శ్రీ మాలవీయా రైల్వే ఉపమంత్రి శ్రీ సానవాజ్ ఖాన్‌గారలు గూడా అలీఘర్ వెళ్ళనున్నారు

ఉస్మానియా సిబ్బందికి కొత్త జీతాల స్కేళ్ళు

విశ్వవిద్యాలయం అధికార ప్రకటన

హైదరాబాద్ అక్టోబరు 4

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని నాన్‌గజిటెడ్ నాల్గవతరగతి ఉద్యోగుల వేతనాల స్కేళ్ళను సవరిస్తూ నేడొక అధికార ప్రకటన వెలువడింది జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్‌కు అనుబంధమైన ఉస్మానియా విశ్వవిద్యాలయ సిబ్బంది అధికవేతనాల కోసం ఆందోళన జరుపుతున్నది

విశ్వ విద్యాలయ రిజిస్ట్రారు జారీ చేసిన ఉత్తర్వును ప్రొఫెసర్ కె సదాంతాచారి సమర్థించుకొనగా సభ్యుడు శ్రీ జి వెంకటస్వామి అందరికీ ఉద్యోగులలో ముఖ్యంగా తక్కువ తరగతి వారికి ఈ వేతనాలు లాభసాటిగా ఉన్నాయి

నూతన ఉత్తర్వుల ప్రకారం ఈ దిగువ విధంగా వేతన స్కేళ్ళు నిర్ణయింపబడతాయి జవాను బాకలివార్‌బాయ్ కామాటి ఉద్యోగుల వారు రు 26 1 40 స్కేలు మంజూరు చేశారు వీరికి లోగడ రు 18 1 25 స్కేలును ఇచ్చేవారు

ఆయిల్ ఇంజను డ్రయివరు రోమ్ము మెషీన్ మాస్టర్ రీడరు బిల్ కలెక్టర్లకు రు 50 2 64 3 85 స్కేలుకూ ఎలక్ట్రిషియన్ అప్రెంటు పాపు ఇన్‌స్పెక్టరు మెకానిక్కు ఫోర్‌మెన్ మొదలైన తరగతి వారికి రు 80 3 92 4 100 ల స్కేలు మంజూరయింది

బి తరగతి ఉద్యోగులలో శిక్షణలో ఇన్‌స్పెక్టరు ఎక్సిటియ జిల్, గుమాస్తా (సెకండ్ గ్రేడ్ కమ్, సూపర్‌కిపరు మొదలైన వారికి 90 4 110 5 150 7 1/2 180 స్కేలు లభిస్తుంది

ఎ తరగతిలో సీనియర్ లెక్చరర్లు పాత స్కేలులో మార్పు లేదు లోగడ మాదిరిగానే వారికి 180-10 250-15 355 స్కేలు ఇచ్చారు

జూనియర్ లెక్చరరు అసిస్టెంటు కెమికల్ అనిస్టెంటులకు రు 180 7 1/2 210 10 290 15 350 స్కేలు లభిస్తుంది

ఆఫీసు సూపరింటెండెంట్ స్కేలు గార్డెనర్లకు రు 150 7 1/2 210 10 300 ల స్కేలు ఇచ్చారు

తన స్కేళ్ళ సవరింపుకు ఉద్యోగుల తరపున శ్రీ జి వెంకటస్వామి రిజిస్ట్రారు ప్రొఫెసర్ సదాంతాచారిని అభినందనలు తెలిపారు

ప్రభుత్వోద్యోగులతోపాటు వేతనాల స్కేళ్ళను సవరించాలని ఉద్యోగులు ఎప్పటికీ కోరుతూనే ఉంటారని శ్రీ వెంకటస్వామి తెలిపారు

రైలు ప్రమాదంలో ఇద్దరు మృతి

8 మందికి గాయాలు

బొంబాయి అక్టోబరు 4

బొంబాయి పట్టణ పొరాన్ని ఎక్స్‌ప్రెస్ అకస్మాత్తుగా పట్టాలు తప్పిన కారణంగా ఇంగు వారియాలు మరణించగా 8 మంది గాయపడి స్పృహతప్పారు. జనాలలోనికి ప్రవేశించిన 9 బోగీలు దూరంలో ఈ సంఘటన జరిగింది

కటాంగా స్వాధీనానికి కాంగో సన్నాహాలు

సరిహద్దు పొడవునా సేనల సమీకరణ

లియాపాల్డ్‌విల్, అక్టోబరు 4

కటాంగా రాష్ట్రం సరిహద్దు పొడవునా కాంగో కేంద్ర ప్రభుత్వ సేనల సమీకరణ జరుగుతున్నటు నేడిక్కడ అధికారికంగా తెలియవస్తున్నది

బలప్రయోగంద్వారా కటాంగాను స్వాధీనంచేసు కోవాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగో పార్లమెంటు విభాగం భద్రతా మండలి ఆమోదించింది

గంగానది వరదలు

ప్రమాదస్థాయికి మించి రెండు అడుగులపైగా ప్రవాహం

వారణాసి అక్టోబరు 4

గంగానదికి మళ్లీ వరదలు తీవ్రంగా వస్తున్నాయి ఈ నీళ్ళు ఇక్కడ ప్రమాద స్థాయికి మించి రెండు అడుగుల 3 అంగుళాల నీరు ప్రవహిస్తున్నది

ఏకలిపి ప్రయోజనం

ప్రధాని నెహ్రూ వివరణ

మధుర అక్టోబరు 4

భారతదేశ భాషలన్నింటికీ ఏనాటికైనా ఏకలిపి ఏర్పడక తప్పదు ఐనా అంతమాత్రాన దేశ భాషల స్వంతలిపి రూపు రూపు పోతుందని వెరగందనవసరం లేదు అని ప్రధాని నెహ్రూ అన్నారు

ఇతర రాష్ట్రాలవారు ఏ రాయి భాషను సులభంగా నేర్చుకోందుకు యీ ఏకలిపి యెంతగానో ఉపకరించగలదన్నారు హిందీ గ్రంథాలు తమిళ లిపిలో ప్రచురించటం తమిళులకు ప్రయోజనకరం సాధారణ ఆకాశవాణి ప్రచురించే వార్తలను అన్ని లిపులలోనూ ప్రచురించాలని సాహిత్య అకాడమీ అధ్యక్షుడుగా తాను యిదివరలోనే సూచించామన్నారు

యీ లకు ప్రజలకు లోపు లేదు అని శ్రీ నెహ్రూ ఇతరులు ప్రణాళికలతో కాంగ్రెస్ ప్రణాళికను పోలుస్తూ అన్నారు

అకాలీ ఖైదీల విడుదల

పంజాబ్ ఎ భుతీ ఉత్తర్వు

చండీగఢ్ అక్టోబరు 4

హింసానేరాలకు గాకుండా ఇటీవల ఇతరత్రా నేరాలకు అరెస్టయిన అకాలీ ఖైదీలందరిని విడుదల చేయడానికి పంజాబ్ ప్రభుత్వం నేడు నిశ్చయించింది

ఈ నిర్ణయంవల్ల 614 గురు అకాలీ ఖైదీలకు చెర విముక్తి కలుగనున్నది

తారాసింగ్ ప్రతాపసింగ్ యోగిరాజ్ నూర్ దేవలపై దాడులు చేసిన కేసులు గూడా ఉపసంహరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది

హింసేతర నేరాలకు అరెస్టు వారంటు జారీయైనా అరెస్టు కాకుండా తిరుగుతున్న వారు నాలుగు రోజులలోపుగా పోలీసుల స్టేషనుకో వారిపై కేసులు ఉపసంహరించి వారిని గూడా విడుదలచేయ నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ సింగ్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు

స్వతంత్రపార్టీ నాయకుడు సర్దార్ ఉదాంసింగ్ విడుదల పరచున్నగూడా యీ వేళ ప్రత్యేకంగా పరిశీలించవలసినట్లు శ్రీ కైరాన్ పేర్కొంటారు

ఐతే కమ్యూనిస్టులపై దాడులు కేసులు పెట్టి జైలులో నడపడానికి ప్రభుత్వం నిశ్చయించుకుందని గూడా శ్రీ కైరాన్ తెల్పారు

వాషింగ్టన్

వాషింగ్టన్ అక్టోబర్ 4

[illegible]

దక్షిణ వియత్నాంపై దాడికి దక్షిణాపై ఆరోపణసన్నాహం

సైగాన్, అక్టోబరు 4

దక్షిణ వియత్నాంపై సైనికంగా దాడి జరిపేందుకు సోవియట్ సేనాని జనరల్ అలెక్సీ ఆటోమాక్ స్వయంగా సన్నాహాలు చేస్తున్నట్లు దక్షిణ వియత్నాం ప్రభుత్వం నేడు ఆరోపించింది.

ఉత్తర వియత్నాంలో యీ సోవియట్ సేనాని ఉనికి కేంద్రం యీ ఉద్దేశంతోనే అని ఆ ప్రభుత్వం అంతరాతీయ కంట్రోల్ కమిషనుకు అందజేసిన అభియోగ పత్రంలో పేర్కొన్నది

వినోబా అస్వస్థత

జోరాట్ అక్టోబరు 4

ఆచార్య వినోబాభావే నిన్నటి నుండి అస్వస్థులై ఉన్నారు. ఇక్కడికి 19 మైళ్ల దూరంలో గల యూనిలో విశ్రాంతి తీసుకున్నారు.

సమితి కార్యాలయ పునర్నిర్మాణం

కాత్కాలికంగా సోవియట్ ప్రతిపాదనల ఉపసంహరణ

న్యూయార్క్ అక్టోబరు 4

సమితి కార్యాలయపునర్నిర్మాణం సమస్యపై సోవియట్ రష్యా కాత్కాలికంగా తన ప్రతిపాదనలు ఉపసంహరించుకొని యీ విషయమై అధికారాలు అసియా దేశాల ప్రతిపాదనలను బలపరచుటకు నిశ్చయించుకుంటే అన్ని [illegible] ఉన్నాయి. ఇక్కడికి 19 మైళ్ల దూరంలో గల యూనిలో విశ్రాంతి తీసుకున్నారు.

సమితి సచివుడి కమ్యూనిస్టుల నిష్క్రమణ

జాతీయ చైనా ప్రతినిధి ప్రసంగించనున్న సమయంలో నిరసనగా వాకౌట్

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4

సమితి సమావేశంలో జాతీయ చైనా ప్రతినిధి షేక్ చాంగ్‌హువాన్ ప్రసంగించ దానికి ఉద్యుక్తుడవుతూండగా, రష్యా ప్రతినిధి నాయకత్వంలో కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు సభ నుండి నిష్క్రమించారు

సమితిలో చైనా (కమ్యూనిస్టు) సభ్యత్వ సమస్యపై వస్తున్న గొడవ దానికి సమితిలో ప్రాతినిధ్యం అర్హత లేదని ఎలాగైనా దాని ప్రవేశం నిలిపివేయాలని కొన్ని దుష్ట పరాలు ప్రయత్నిస్తున్నాయనీ అలా ప్రవేశం కల్పిస్తే సమితి సమితి నుండి వైదొలగి ఐక్యరాజ్యసమితి కూడా పనికుండదని కొందరు సభ్యులందరూ అభిప్రాయపడి మెజారిటీ షేక్ హెచ్చరించారు

చైనా జాతీయతను పరిరక్షించాలంటే జాతీయ చైనా నిలబెట్టుకున్నదనీ కమ్యూనిస్టు వాదనతోనే 60 లక్షల మందికి విముక్తి కలిగించడానికి అవకాశం కోసం జాతీయచైనా ఎదురుచూస్తున్నదనీ చటంమోదా న్యాయంమోదా కాంతి ఆధారపడి లేదనీ ఒక్క రాజకీయ వ్యవస్థ పైనే కాంతి ఆధారపడి ఉన్నదనీ పేర్కొన్నారు నెలకొన్న సంక్షోభం ఎంతో కాలం ఇలా ఉండకూడదని షేక్ హెచ్చరించారు

ప్రకటన
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క సబ్సిడరీ)
ఒక ప్రత్యేక శాసనం ప్రకారం భారతదేశంలో నెలకొల్పబడినది
మెంబరు లయబిలిటీ పరిమితము
మా బ్యాంకు యొక్క ఒక బ్రాంచి
గురువారం, 1961 అక్టోబరు 5 న తేదీన
సిద్దిపేట
(మెదక్ జిల్లా, హైదరాబాద్)
లో తెరువబడుతున్నదని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము

పంచాంగం
గురువారం
5 అక్టోబరు 1961

శ్రీప్రమాదీ సంవత్సర భాద్రపద బహుళ ఏకాదశి వరకు 8 55 వరకు అశ్లేష సాయంత్రం 2 39 వరకు వర్జ్యం తెల్లవారుజామున 4 18 మొదలు 6 1 వరకు ఏకాదశి తిథి

వ్యాపారస్థులకు వండి బంగారాలు మంది వృతి నూలు మంది మానె దినుసులు మంది కొబ్బరి మిర్చి మార్పులుండవు ధాన్యాలు అపరాలు నిలకడ

రైతులకు నూతన ప్రారంభములకు మంచిదికాదు నిత్యకృత్య కార్యాలు చూచుకొనుటకు మంచిది

మంచిచెడలు సినిమా రంగములకు యంత్రములు కొనుటకు అమ్ముటకు వృత్తి వ్యాపారాలకు మంచిది మాతన వ్యయత్నాలకు అధికార్ల దర్శనములకు రాజకీయాలకు ప్రయాణాలకు డబ్బు లావాదేవీలకు మంచిది కాదు

అదృష్ట సంఖ్యలు - 5 9 0

ఆంధ్రభూమి

గురువారం 5 అక్టోబరు, 1961

ద్వంద్వ భావం

స్వాతంత్ర్యం కోసం పోరాటం

జరిగే రోజులలో-బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెస్ వారిని జైలుకు పంపుతూంటే గాంధీజీ భారతదేశమే ఒక పెద్ద చెరసాల జైలులో జైలు అందువల లోపల ఉన్నా బయటఉన్నా తేడా ఏమిటి? అన్నారొక సారి వెనుకబడిన జాతులు వర్గాలు అంటేపై గాంధీజీ భావనవరకు భావనే కలుగుతుంది మొత్తం భారత దేశమే వెనుకబడి ఉంది అందులో మళ్లీ వెనుకబడిన వర్గాలని, ప్రాంతాలని, విభజన జరుగుతూంటుంది కొంతవరకూ అది అవసరం కావచ్చు జాతి వెనుకబడి ఉండడం, అంధులో కొందరు మరీవెనుకబడడం అన్యాయమే కావచ్చు కాని వెనుకబడడం అంటేఏమిటి? సాంఘికంగానా? అరికంగానా? పాశ్చాత్యదేశాలలో సాంఘికంగా ముందుండి ఆర్థికంగా వెనుకబడడం అంటూ ఉండదు ఘనలో ఉన్నవి సాంఘిక వ్యత్యాసాలు వారిలో లేవు మన వ్యత్యేక సాంఘిక వ్యవస్థ వల్ల "వెనుకబడిన తనం" అనేది యిక్కడ గజిబిజి అయింది

మొన్న బేగంపేట విమానాశ్రయంలో పండిత నెహ్రూ కొద్దిసేపు ఆగినపుడు, వెనుకబడిన జాతుల సమాఖ్య తరఫున కొందరు ప్రతినిధులు ఆయనను కలుసుకొని ఒక మెమొరాండమ్ సమర్పించారు ఆ సందర్భంలో వారితో ప్రధాని, తామువెనుకబడి ఉన్నామని బాధపడే వారి పట నాకు సానుభూతి లేదు ఎవరినైనా సరే వెనుకబడిన వారు అని శాశ్వతంగా అనలేము అటువంటి ఆలోచనలకు స్వస్తి చెప్పడం మంచిదని నా సలహా అన్నారు

వెనుకబడిన జాతులపై సానుభూతి లేక నెహ్రూ అలా అనలేదు. "వెనుకబడిన తనానికి" ఒక ప్రత్యేక ప్రయోజనంకల్పించి దానికి శాశ్వతత్వం ఆపాదించకూడదని ఆయన అభిప్రాయం. దూరదృష్టితో చూస్తే-వెనుకబడిన తనం ఒక ప్రత్యేక అర్హతగా శాశ్వతత్వం పొందిన నాడు, దాని వెనువెంట, దేశ సమగ్ర సౌభాగ్యానికి అటంకంకలిగించేఅనేకఅనర్థాలు ఉదయించ గలవు వాటిని మనస్సులో పెట్టుకున్న పండిత నెహ్రూ ఆ మాట అన్నారు

మధురలో సమావేశమైన ఎఐసిసి ముందు పెట్టడానికి ఒక అనధికార తీర్మానానికి వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది శ్రీ వాగప్ప ఆశ్చర్య ప్రవేశ పెట్టమన్న తీర్మానం అది కుల, మత వర్గ, వ్యత్యాసాలతో నిమిత్తం లేకుండా కేవలం ఆరిక దుస్థితి ఒక్కటి మాత్రమే ప్రమాణంగా తీసుకుని, ఆ రీత్యా వెనుకబడిన వారందరి అభివృద్ధినీ సాధించే పద్ధతిలో పథకాలు రూపొందించే నిమిత్తం ఒక కమిటీని ఎర్పాటు చేయాలని ఆ తీర్మాన సారాంశం

తీర్మానానికి సుదీర్ఘమయిన వివరణ కూడా ఉంది దళిత జాతుల తెగల కులాల అభివృద్ధికి యింత పరకూ ప్రభుత్వం తీసుకున్న చర్యలు సముచితమైనవే కాని వాటి ప్రయోజనం అర్భాటబలం ఉన్న కొద్దిమందికి మాత్రమే దక్కింది తమ దుస్థితిని చెప్పుకోవడానికి నోరులేని నిస్సహాయులు విస్మరింపబడ్డారు నిజమైన సాంఘిక న్యాయం వేకూరి అభివృద్ధి సర్వతోముఖంగా ఉండాలంటే ఆర్థికదుస్థితి ఒక్కటే వెనుకబడన తనానికి నిజమైనగీటురాయిగా ఉండాలి అది తీర్మాన వివరణ సారాంశం

ఏఐసిసి సభ్యులు తీర్మానాన్ని ఎంతవరకూ అదరిస్తారనేది అనుమానాస్పదం కొంత చర్చ మాత్రం జరుగుతుంది గాని చివరకు తీర్మానం ప్రస్తుతానికి ఉప సంహరింపబడుతుంది ఐనా పాలక వర్గం దీర్ఘ దృష్టితో ఆలోచించ వలసిన అంశమది తీర్మానకర్త వివరణలో కొంత సత్యం లేకపోలేదు నేటి రాజకీయ వాతావరణంలో వెనుకబడినతనం ఒక ప్రత్యేక అర్హతగా పరిగణింపబడుతున్న తరుణంలో, ఆర్థికస్థితి ఒక్కటే కోల బద్ధగా ఉండాలంటే అనేక వర్గాలు అంగీకరించవు తీవ్రంగా ప్రతిఘటిస్తాయి

మనదొక విచిత్రమైన సాంఘిక రాజకీయస్థితి దేశంలోని పెద్దలందరూ మొన్ననే ఢిల్లీలోసమావేశమై జాతీయసమైక్యత సాధించబడాలంటే కుల మత వర్గ ప్రాంతీయ దురభిమానాలు పోవాలన్నారు భారతీయుల ప్రవర్తనకోసం సుదీర్ఘమైన సూత్రావళి తయారుచేశారు మళ్ళీ అదేగుక్కలో వెనుకబడిన కులాల వారంటూ వెనుకబడిన వర్గమైన మాలంటూ, పండిత నెహ్రూ ఎద్దకు వెళిగెడుతు నడుపుతారు అందం ఎత్తైక తలనూ ఛద్రం కాపాడి మళ్ళీ అందరూ ఉమ్మడి సాంఘికదృక్పథంఅలవరచుకోవాలంటారు.

దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉత్పత్తి పెరిగితేగాని దారిద్ర్యాన్ని నిర్మూలించలేమని తెలుసుకున్నాం.అదిశాస్త్రీయవైజ్ఞానిక దృష్టి. కాని సాంఘికవ్యవస్థ పునర్నిర్మాణంలో మాత్రం ఆ దృష్టి యింకా అలవరచుకోలేక పోతున్నాము. కాని శాంతి పథనే వైజ్ఞానిక దృక్పథంకూడాఅవిభాజ్యం.

కుల మత వర్గ, దురభిమానాలు ప్రతి ఒక్కరూ విడనాడాలి

కార్యవర్గం ముసాయిదా తీర్మానంలో జాతీయ సమైక్యతకు సూచనలు

మధుర, అక్టోబరు 4

జాతీయ సమైక్యత మీద కాంగ్రెస్ కార్యవర్గం తయారుచేసిన ముసాయిదా తీర్మానం, స్థూలంగా ఢిల్లీ జాతీయ సమైక్యత సమావేశపు నిర్ణయాలకు అనుగుణంగా ఉన్నది

భారతీయులందర్నీ ఉద్బోధిస్తూ కాంగ్రెస్ కార్యవరం వివక్షరమైన నేటి వ్యవస్థ పరిస్థితిని పేర్కొన్నది అటు ప్రచ్ఛన్నయుద్ధాల కారుమేఘాలు ప్రపంచాన్ని కాడలగొడుతున్నాయనీ యిటు దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు పుంజుకుంటున్నాయనీ యీ సమయంలో ప్రతి ఒక్కరూ కుల మత వర్గ ప్రాంతీయ సంకుచితత్వాలను విడనాడి దేశాన్ని సంఘటితం చేయాలని కార్యవర్గం హెచ్చరించింది

జాతీయ సమైక్యతా సమావేశపు నిరాజాత్మకసూచనలనుఆచరణలోకి తీసుకురావాలనీ ముఖ్యంగా విద్యా విధానపు ప్రాముఖ్యాన్ని వహించాలనీ ముసాయిదా తీర్మానం పుటం కినున్నది

అరికాభివృద్ధి విషయంలో ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించాలనీ యీ వ్యత్యాసాలు ఊతగా తీసుకుని అభివృద్ధి నిరోధక శక్తులు ఆందోళనలను లేవదీస్తున్నారనీ కార్యవర్గం హెచ్చరిస్తున్నది

విదేశీ వ్యవహారాల తీర్మానం

ఐక్యరాజ్య సమితి కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం ఇకముందుసేపే ఎఎఫ్రోఆసియా సమితిని ఏర్పాటు చేసేవిగా ఉండాలనీ పాద్యమైనంతగా వర్ధిల్ల అంగీకారాన్ని పొందాలనీ కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన ముసాయిదా తీర్మానం స్పష్టీకరించింది

ఎఫ్ఎఐ పిలో ప్రతిపాదించనున్న విదేశ వ్యవహారాల ముసాయిదా తీర్మానాన్ని తొంభై నిముషాల పేపు తర్కలు జరిపిన అనంతరం కార్యవర్గం ఆమోదించింది

హోమర్లెలు మృతికి దారితీసిన పరిణామాలను గురించి ఒక అంతర్జాతీయ సంఘం దర్యాప్తు జరపాలని తీర్మానం కోరింది

ప్రపంచంలో ప్రస్తుతం నెలకొని వున్న ఉద్రేకాలపట కార్యవరం ఆందోళన వెలిబుచ్చింది

కాంగో సమస్యను గురించిన ప్రస్తావన కూడా తీర్మానంలోవుంది సమితి నిరయాలమ కాంగోలో అమలుపర్చితీరాలని కార్యవర్గం అన్నది

పిరియాలో ఇటీవల జరిగిన ఎంఘటనల పట ఆందోళనను వెలిబుచ్చుతూ ఆ సంఘటనలు మధ్యప్రాచ్యంలో ఘర్షణలకు దారితీయవచ్చునని అరబ్ ఐక్యత విచ్ఛిన్నం కావచ్చునని కార్యవర్గం పేర్కొంది

సంయమం వహించాలనీ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ అంటూ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ చేసిన ప్రకటన పట కార్యవరం హర్షాన్ని వెలిబుచ్చింది

అణ్వస్త్ర పాటవ పరీక్షలను పునః ప్రారంభించడం పట్ల కార్యవర్గం తన నిరసనను వెలిబుచ్చింది ఆ పరీక్షలను వెంటనే విరమించుకోవాలని విజ్ఞప్తి చేసింది

నుసిర శాంతి స్థాపనకు అనువరమైన సంవూర నిరాయుధీకరణ సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్యవరం విజ్ఞప్తి చేసింది

సమితి తీర్మానాల కనుగుణ్యంగా వలస తత్వ నిర్మూలనకు అవసరమైన చర్యలనన్నిటిని తీసుకోవాలని అంటు అంగోలలో స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడానికి పోర్చుగల్ అనుసరిస్తున్న దమనరీతి ప్రపంచ ప్రజలను దిగ్భ్రాంతుల్ని చేసింది అని కార్యవరం వివరించింది

స్వాతంత్ర్యం కలం పోరాడుతున్న అల్జీరియా ప్రజలను చలవరుస్తామని కార్యవర్గం పునరుద్ఘాటించింది

ఘనాలో ఎన్‌క్రూమా ప్రతకక్షుల అరెసులు

అక్రా, అక్టోబర్ 4

ప్రముఖ్యసిద్ధ ఘనా న్యాయవాది పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడైన జో అప్పయ్యను నిన్న ఉదయం ఘమ్మి అనే పోట అరెస్టుచేసి జైలుకు పంపుకొని వెళ్లారు.

పందొమ్మిదోశతాబ్దపుసాంఘిక దృక్పథంతో, ప్రవర్తనతో, యిరవైయో శతాబ్దపు పారిశ్రామికాభివృద్ధిని సాధించలేము. ఈ ద్వంద్వ భావమే మన పురోభివృద్ధికి అడ్డుతగులుతున్నది.

"పాపపు" లాటరీ

కౌలాలంపూర్ అక్టోబరు 4

మలయా తూర్పు నగరము దక్షిణంలోని కోట బహూర్‌లోని ఒక మసీదుకు 400 మంది మహమ్మదీయులు ప్రార్థనకై పోజరయ్యారు కాని ఇమాం మాత్రం రాలేదు పాంఖిక సంక్షేమ కార్యక్రమాల లాటరీ ద్వారా గడించిన డబ్బుతో కట్టబడ మసీదులు పాపభూయిష్టమైన నికెలాంటాన్ రాష్ట్రం చేసిన ఉత్తర్వుల ప్రకారం తానుహాజరు కాలేదు ఇమాం అన్నాడు కెలాంటాన్ మతవ్యవహారాలశాఖ అలాంటి మసీదులో అంటే లాటరీ డబ్బుతో నూర్చిగానగాని కొంత లాటరీడబ్బు ఉపయోగించి కట్టబడ్డ మసీదుల్లో ప్రార్థనలు జరపడం పాపమని ఆజ్ఞాపించింది

జనసంఘంచే 5 వేల మంది వలంటీర్లకు శిక్షణ

హైదరాబాద్ అక్టోబరు 4

రాష్ట్ర జనసంఘ పార్టీ వారు అసెంబ్లీకి ఎన్నికల్లో నిలబడే యీ పార్టి 110 వ్యక్తుల తరపున ప్రచారం చేసేందుకు 5 000 ల మంది వ్యక్తులను శిక్షితులను చేయడానికి నిర్ణయించింది ఈ విభాగం లోక్ సభకు 15 సాధారణ సభకు పోటి చెయ్యదలచింది అఖిల భారత జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటిస్తున్నారు అక్టోబరు నవంబరు నెలల్లో జిల్లా లో శిక్షణ శిబిరాలను నిర్వహించాలని ప్రతిపాదించబడింది

మర మగ్గాల సంఖ్య హెచ్చించాలని చేనేత పని వారి విజ్ఞప్తి

హైదరాబాద్ అక్టోబర్ 4

మర మగ్గాల సంఖ్యను హెచ్చించాలని కోరుతూ నారాయణ పేట చేనేత కార్మికులు అక్టోబర్ ఒకటన జేడీన అక్కడ ఒక ఊరేగింపు జరిపారు ఈ సందర్భంలో ఒక సమావేశం కూడా జరిగినది నారాయణ పేట చేనేత పని వారి సంక్షేమ సంఘం అనే పేరుతో ఒక సంఘాన్ని నియమించటానికి వారు నిర్ణయించారు

హరిజన అభ్యుదయ దినోత్సవం

నూజివీడు అక్టోబర్ 4

నూజివీడు పంచాయితీ సమితిలోని తాడేపల్లిలో ఇటీవల హరిజన దినోత్సవం జరిగింది ఈ సందర్భంలో బాల బాలికలకు ఆటల పోటీలు జరిగాయి సాయంత్రము జరిగిన సభకు శ్రీ పి హెచ్ రాధాకృష్ణ (సబ్ కలెక్టర్ మెంటు ఆఫీసరు) అధ్యక్షత వహించారు సభలో ముఖ్య సేవక కుమారి కృపాజీవి సోదరి ఎడ్యుకేషనల్ అధికారిణి శ్రీ కె చక్రపాణిరావు గార్లు హరిజన దినోత్సవము గూర్చి మాట్లాడారు అంతకు పోటీలలో గెలుపొందినవారికి శ్రీ ఎ హెచ్ రాధాకృష్ణ బహుమతులు పంచి పెట్టారు ఈ సందర్భములో ఎనిమిది ఎస్ సి కుటుంబాలకు ఎర్పాటు చేయబడినది

లంచం పచ్చుకొన్న నేరంపై పీల్డు సర్వేయర్ అరెస్టు

జామీనుమీద విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 4

సిటిల్మెన్సీ శాఖకు చెందిన ఒక ఫీల్డు సర్వేయర్ భువనగిరి తాలూకాలోని ఇంక్రియాల గ్రామంలో రు 50 లంచం పచ్చుకుంటూండగా లంచగొండి నిరోధక శాఖ పోలీసులు అతనిని అరెస్టు చేశారు

ఇంక్రియాల గ్రామంలో పై అధికారి భూములను తిరిగి సర్వేచేస్తాడు లంచాలివ్వమని గ్రామీణులను బాధపెడుతున్నట్టు తెలుస్తున్నది

లంచాలు పచ్చుకొన్నా తన్న అభియోగాన్ని అతనిమీద మోపారు అనంతరం జామీనుమీద విడిచిపెట్టారు

అత్త అనువుల గొన్న అల్లుని శవం

కారకాస్ వెనిజులా అక్టోబర్ 4

వెనిజులాలోని పెకాయి గ్రామంలోని శ్మశాన వాటికలో రాబరీ (దొంగతనం) అనుమానితుడు మృతదేహాన్ని పూడ్చుటకు గోయి తవ్వుతూండగా గుండెజబ్బుతో బాధపడుతున్న అతను శవపేటికమూత తెరచుకొని గోతిలోంచి పైకివచ్చి గట్టిగాకేకలేస్తూ ఇలు చేరాడు

గోయి ప్రక్కనేవున్న అతనిఅత్తగారు ఈ దృశ్యంచూసి గుండె ఆగిపోయి ప్రాణాలొదిలింది

అలుడికోసం తవ్విన గోతిలో అత్తగారు పూడ్చబడుతుంది వైద్యులు క్షుణంగా పరీక్షించి ఈసారి నిస్సందేహంగా మరణించినది వాజ్ఞాలు మిత్రారు

గోదావరి కలపవర్తక సంఘం

రాజమండ్రి అక్టోబరు 4

(ఆంధ్రభూమి విలేఖరి)

గోదావరి కలపవర్తక సంఘం వార్షిక సమావేశం అధ్యక్షులైన శ్రీ చందరాల వెంకటరామమోహనరావు అధ్యక్షతను ఇటీవల జరిగింది కార్యదర్శి శ్రీ వేగరాజు ఆదినారాయణ మూర్తి సమర్పించిన నివేదిక జమా ఖర్చులూ ఆమోదింపబడినవి యీ క్రింది పాలకవర్గం రాబోవు సంవత్సరానికి ఎన్నికైనారు శ్రీ కంటిపూడి సుబ్బారావు (అధ్యక్షులు) శ్రీ కె రామలింగయ్య (ఉపాధ్యక్షులు) శ్రీ బండారు అప్పారావు (కార్యదర్శి) శ్రీ గాది శేషగిరిరావు (సహకార్యదర్శి) శ్రీ కోనేరు వీరరాఘవయ్య (కోశాధికారి) శ్రీయుతులు మణిలాల్ పేట్ పి వి ఆర్ మోహనరావు వి వి సుబ్బారావు వర రామయ్య వి ఆదినారాయణ మూర్తి పి కొండయ్య వి ఎల్ గాపింహమూర్తి డి సుబ్బారావు జె సత్యనారాయణ టి కుటుంబరావు (సభ్యులు)

పంచదార ఫ్యాక్టరీల కార్మికులు

శ్రీ యస్ బి గిరి ప్రకటన

హైదరాబాదు అక్టోబర్ 4

ఆంధ్రప్రదేశ్ పంచదార ఫ్యాక్టరీల కార్మిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్ బి గిరి ఇటీవల ఆంధ్ర ప్రాంతంలోని అనేక చక్కెర ఫ్యాక్టరీలను సందర్శించి వచ్చారు

వేతనాల సంఘంసిఫారసులను సక్రమంగా అమలు చేసేందుకు కేంద్ర చక్కెర వేతనాల సంఘం సిఫారసు చేసిన ప్రకారం ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ గిరి కార్మిక మంత్రికి విజ్ఞప్తి చేశారు

శిథిలంట నగరాల అందాలరాణిని ఎన్నుకొనటానికి అక్టోబర్ ఒకటవ తేదీనాడు పెర్సిస్‌లో జరిగిన పోటీలో పెనల్పకు వచ్చిన సుందరులు.

మట్టిలేని కూరగాయల తోట

మాస్కో అక్టోబర్ 4

సోవియట్ దేశ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు వృక్ష విజ్ఞాన సంస్థ ప్రయోగశాలలో మట్టి అవసరం లేకుండానే దోసకాయలు పండించబడాయి

ఈ విధంగా పండించబడిన దోసకాయ మొక్కలో ఒక్కొక్క దానికి 5 6 కిలోగ్రాముల దోసకాయలు కాచాయి మట్టిలేని యీ తోటలో ప్రతిచదరపు మీటరుకు 30 కిలోగ్రాముల దోసకాయల చొప్పున పండుతున్నాయి

మొక్కలను పెంచే కొన్ని ఉష్ణ గృహాలో గులకరాళ్లు ఇసుక మీద మొక్కలు పెంచబడాయి యంత్ర సహాయంతో పోషక పదార్థం మొక్కలకు సరఫరా చేయబడుతుంది దీనివల్ల ఖర్చు 30 50 శాతం తగుతుంది

ప్రొఫెసర్ జనోస్‌జుర్బిత్కీ యీ విధంగా చెప్పారు ఈ పద్ధతి సాగువల్ల మనం మట్టిని గురించీ దానిని సారవంతం చేయటం గురించీ పట్టించుకోనవసమే ఉండదు ఈ పద్ధతి శాస్త్రజ్ఞులకు చాలా కాలంగా తెలుసు కాని వేళకు తగుగాలి లభించే పద్ధతి కనబడకపోవటంతో యీ రకం సాగు విస్తృతిని పొందలేదు ఇప్పుడు మొక్కలు ఉండే టాంకులోకి గొట్టాల ద్వారా గాలి పంపించబడుతున్నది

దేశభవిష్యన్నిర్మాణంలో యువకుల విశిష్ట పాత్ర

నీలకంఠం ఖాళా కేతన్ వార్షికోత్సవ సభలో శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4

దేశం స్వాతంత్ర్యం పొందాక, ప్రజలమీద ముఖ్యంగా నేటి యువకులమీద, మునుపెన్నడూ లేనంతగా బాధ్యత బరువు నైతికంగా మోపబడింది జాతిని తిర్చి దిద్దవలసిన బాధ్యత, ఆదర్శప్రాయంగా నడుచుకోవలసిన విధి; నేటి యువకులదే నేనడం అతిశయోక్తికాదు దేశ పురోభివృద్ధి అవసరాన్ని ఆగత్యాన్ని గమనించి జాతి వెన్నెముకగా నేటి యువతరం తయారు కావాలి" అని నీలకంఠ ఖాళానికేతన్ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ నూకల చంద్రారెడ్డి ఉద్బోధించారు

హైదరాబాదులోని అలియాబాదు బస్తీ నీలకంఠ ఖాళానికేత వార్షికోత్సవ సభ మొన్న సాయంత్రం శ్రీ ప్రసన్న గజానన బాలకోవృత పాఠశాల వరణలోజరిగింది ప్రారంభంలో నికేతన్ అధ్యక్షులు శ్రీ పి సత్యనారాయణరెడ్డి సభికులకు స్వాగతం పలికారు కాలేజ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి ఇతర పక్షలు శ్రీమతి సుశీలా విద్యాలంకృత శ్రీయుతులు వెలమాటి రమేశ్చంద్ర చౌదరి శ్రీ లక్ష్మణరావులకు స్వాగతము చెప్పారు నాలుగు పత్రాల ప్రాయం పైబడిన నీలకంఠ ఖాళానికేతన్ జాతిపిత గాంధీజీ పుణ్య జన్మదినోత్సవంనాడు బదవ వార్షికోత్సవం జరుపుకొంటున్నదనీ ఇంతవరకు నికేతన్ ద్వారా నిర్వహింపబడిన కార్యక్రమాలు వివరించి సహకారంవల్లవిజయవంతములైనవనీ శ్రీ సత్యనారాయణరెడ్డిగారు తమ స్వాగతోపన్యాసములో చెప్పారు

సభను ప్రారంభిస్తూ శ్రీ లక్ష్మణరావు అలియాబాదు యువకులు అశుంఠిత శక్తితో సమాజసేవ కళాసేవ చేస్తున్నందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చారు జాతీయైక్యత భావ సమైక్యతకు పునాదులువేసి అనాదిగా వస్తున్న అనైక్యతాన్ని జాతి జీవితం నుండి తొలగించి నూత్న చైతన్యాన్ని భావవిప్లవాన్ని తీసుకరావాలని నికేతన్ సభ్యులకు సభికులకు విజ్ఞప్తి చేశారు గాంధీజీ జయంతిని వేడుకగా జరుపుకోవడమే కాక ఆయన జీవితాన్ని జీవిత విధానాన్ని ఆదర్శంగా తీసుకొని ఆచరణద్వారా ఋజువు పర్చాలి దేశాభివృద్ధికి విజ్ఞాన ప్రగతికి తమ కాలాన్ని శక్తిని యువకులు ధారపోయాలి దేశసేవకు చిత్తశుద్ధి చాలా అవసరం కనుక యువకులు చిత్తశుద్ధితో ముందడుగు వేయాలని శ్రీ లక్ష్మణరావు అన్నారు

శ్రీమతి సుశీల విద్యాలంకృత శ్రీ వెలమాటి రమేశ్చంద్రా చౌదరి ప్రసంగిస్తూ గాంధీజీ దేశస్వాతంత్ర్య ప్రదాతలనీ ఆయనకు దేశం సర్వదా ఋణపడి వుంటుందని ఉగడించారు భారత దేశంలో రామరాజ్యం రావాలని గాంధీజీ కలలు న్నారు కాని ఆ కలలు నిజంఈనాటికీకాలేదు అందుకని జాతిపిత గాంధీజి స్వప్న సిద్ధికి యువకులు శక్తివంచన లేని కృషి చేయాలని అప్పుడు గాని ఈ దేశంలో రామరాజ్యం ఎర్పడదనీ అన్నారు

శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి విధ్వంసం బృహత్పథకాలను అమలుకి తస్తున్నదనీ దానికి ప్రజల సహకారం అవసరమనీ అన్నారు అటు దేశానికి అవసరమైన శాసనాలు తలపెడుతూ ప్రణాళికలు రచిస్తూ వున్నప్పటికీ ఇటు కళలను, సాహిత్యాన్ని పోత్సహించేందుకు సంగీత సాహిత్య, నాటక అకాడమీలను ఏర్పర్చిందని అన్నారు. బహుప్రభుత్వమే అన్నీ చేసుందనేభావంతో ప్రజలు వూరుకోకూడదు ప్రజాపాలన జరుగుతున్న నేటి వ్యవస్థలో నిజానికి ప్రజలదే పై చేయి. కనుక ప్రజలు నిర్మాణ కార్యక్రమాల్లో తగినంత ఉత్సాహాన్ని కనబర్చడమే గాక, ప్రతి కార్యక్రమం తమదేనని, వ్యక్తపనిలా చేసుకు పోవాలన్నారు నీలకంఠ ఖాళానికేతన్ నేత్రపర్వ కృషి ప్రశంసా పూర్వకమైనదని అన్నారు.

అనంతరం నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలో చెప్పుకోదగిన అంశం నికేతన్ యువకులు ప్రదర్శించిన నాటిక సన్మానసభ అతరువాత బాలికలు కథక్ నృత్య ప్రదర్శన కావించారు కిసాన్ హంటర్ డాన్సులు ప్రజల మన్నన లను పొందాయి గీతాపఠి కార్యక్రమంతో సాయంకాల సభ పరిసమాప్తమైంది

ఉదయం నిర్వహింపబడిన సాహిత్య గోష్ఠిని శ్రీ దివాకర్ల వెంకటావధాని ప్రారంభించారు శ్రీ గిడుగు వెంకట సీతాపతి అధ్యక్షత వహించారు శ్రీ లక్ష్మణరావు ఉపన్యసించారు శ్రీ నీలకంఠ ఖాళానికేతన్ కార్యదర్శి శ్రీ ఎ పుల్లారెడ్డి ఉపన్యాసకులకు సభానిమిత్తం స్వాగతం చెప్పారు నికేతన్ ఉపాధ్యక్షులు శ్రీ డి యస్ రంగారెడ్డి వందన సమర్పణ చెప్పారు

బంజరు భూముల పంపిణీ

తాలూకా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో తీర్మానాలు

నూజివీడు అక్టోబరు 4

నూజివీడు తాలూకా పర్యవేక్షణ సమావేశము తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ అలపాటి లక్ష్మయ్య అధ్యక్షతను ఇటీవల జరిగింది సభకు 200 మంది కాంగ్రెసు సభ్యులు కార్యకర్తలు విచ్చేశారు

ప్రత్యేకాహ్వానంపై జిలా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం ఆర్ అప్పారావు (యిం ఎల్ ఎ) కూడా హాజరయ్యారు శ్రీ యం ఆర్ అప్పారావు మాట్లాడుతూ బంజర్ల సమస్యను గురించి కాంగ్రెసు ప్రభుత్వము బంజర్ల సమస్యపై చేసున్న కృషిని గురించి మాటాడినారు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోనేరు వీరభద్రరావు ప్రవేశపెటిన తీర్మానములు సభవారు ఎకగ్రీవంగా ఆమోదించారు

అక్టోబరు 9 తేదినుండి ఈ తాలూకాలో కమ్యూనిస్టు పార్టివారు తలపెట్టిన సత్యాగ్రహంలో పాల్గొనవలదని ఈబంజరుసాగుదారుకు పటా విషయములో శ్రీ యం ఆర్ అప్పారావుగారు కృషిచేస్తున్నారని కాన సామరస్యముగా బంజరు సాగుదారు పటాలకొరకు కృషి చేయవలసిందిగా ఈ తాలూకాలోని ప్రజలకు తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తుంది

వేలేరు హనుమాన్ జంక్షన్‌ల నుండి 9 మంది కమ్యూనిస్టులు సంఘంలో ప్రవేశానికి పెటిదరఖాస్తులను తాలూకా కాంగ్రెసుకమిటి అమోదిస్తూ జిలా కాంగ్రెసు కమిటికి సిఫారసు చేసారు

తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అక్కినేని అచ్యుత రామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

దొంగ బంగారం అమ్మకం కేసు

మహమ్మద్ యూసుఫ్ ఎడుదల

హైదరాబాదు అక్టోబర్ 3

దొంగ బంగారం అమ్మకంలో వర్తకులకూ కొనుగోలు దారులకూ సంధాన కర్తగా పనిచేశాడనే నేరంపై అరెసయిన మహ్మద్ యూసఫ్‌కు ఇతర కేసులతో సంబంధం లేని పక్షంలో అతనిని విడుదల చేయవచ్చని నగర సెషన్లపై మేజిస్ట్రేటు శ్రీ వేంకటేశ్వరరావు తీర్పు చెప్పారు

నగర పోలీసు శాఖ అత్యవసరపై కొదిరోజుల క్రితం యూసఫ్‌ను అరెసు చేసి న్యాయ విచారణ శాఖ అదీనంలో ఉంచిన సంగతి పాఠకులకు విదితమే యూసఫ్ పోలీసుతో ఫలక్‌నామాలోరు 11 500 లు విలువగల దొంగ బంగారం తయారీ వస్తువులను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు

పెట్రోల్ ఎక్సయిజు సూపరింటెండెంట్‌కు ఈ విషయం తెలిపానని డిటెక్టివ్ ఇన్స్పెక్టరు ఇచ్చిన సమాచారానుసారం యూసఫ్‌ను ముషీరాబాద్ జైలు నుంచి రేపు విడుదల చేస్తారు

పెట్రోల్ ఎక్సయిజు శాఖవారు ఇతనిని విచారిస్తారు ఈ విధంగా ఎక్సయిజు శాఖవారు విచారణ జరపటం ఈ రాష్ట్రంలో ఇదే ప్రథమం.

నరసరావుపేటలో నీటి కొరత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నరసరావుపేట అక్టోబరు 4

నరసరావుపేట పట్టణం ముప్పెన్నడూ ఎదుర్కొని నీటి ఎద్దడికి ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. విపరీతంగా వర్షాలు కురవ వలసిన జూలై రోజులలో వర్షాలులేవు పట్టణంలోని పెద చెరువు నీరు లేక ఎండి పోయింది వారి వది పలితంగా పట్టణానికి మంచినీటి ఆధారమైన బావులుతూరి గావటు పోయినవి

పంపులవద్ద నీటి కొరత వేసవి వేసవి నీరు అందక తమలో తాము కలహించి కొట్లాడుకొనడం నూతనంగా జరుగుచున్నది కడివెడు నీరు 0 00 నుండి మొదలు రు 12 నుండి వరకు అమ్ముచున్నారు. నీరు పట్టుటకు పట్టణానికి దూరంగా పొలాలలోనున్న బావులకు ఉంటల నుండి మంచినీరు తెచ్చుకొంటున్నారు

మధ్య తరగతి కుటుంబాలు ఉద్యోగులు నీరు కొనుక్కొని తెచ్చుకొనలేక బాధ పడుతున్నారు

వేసవిలో పురపాలక సంఘమువారు బాత్కాలికంగా బావుల ద్వారా నీరుసరఫరా చేశారు -పట్టణపురాయని అధిక వ్యయంతో కూడినవని అనే కారణంతో బావులను అపివేశారు

వర్షాకాలం అయినా యీ బాధు వేసవిలో ఉన్నదేనా మాటలలో వేడు లేవు

ఇటీవల పురపాలక సంఘ సభ్యులు పురప్రముఖులు సమావేశమై పట్టణప్రజలువేడెదుర్కొంటున్న నీటి ఎద్దడికి తమ ఆందోళనను తెలియజేస్తూ బాత్కాలికంగా బావుల ద్వారా నీటిని సరఫరా చేయాలని పవర్ డ్రిల్లరు తెప్పించి పట్టణంలోని మాతులను లోతు త్రవ్వించాలని శాశ్వత పరిష్కారంగా పాటు పర్కుని ప్రారంభించాలనియీవిషయంలోప్రభుత్వంపదకురాయవారం వెళ్ళాలని తీర్మానించారు

తక్షణ సహాయం అందజేయవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ వివేదిక పంపారు

అరిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి యీ సమస్యను గురించి పరిశీలించి ప్రభుత్వము తగు చర్యలు తీసుకొంటుందని తెలియ జేశారు

స్కౌట్ మాష్టర్ల శిక్షణ శిబిరం

మచ

నెల్లూరు జిల్లాలో బంజెర్ల పంపిణీ

(o)

డిసెంబర్ ఆఖరులోగా పూర్తికావాలని క్రింది ఉద్యోగులకు కలెక్టరు ఆదేశం

నెల్లూరు అక్టోబర్ 4

భూములు లేని బీదవారికి భూమిని పంచి ఇచ్చే పనిని 1961 డిసెంబరు మాసాంతానికల్లా పూర్తి చేయాలని తహసీలు దారులకూ ప్రత్యేక సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశానని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ మంజూర్ - ఉల్ - వాక్ సూళ్ళూరుపేటలో తెలిపారు

సూళ్ళూరుపేట పూర్వ విస్తృత జిల్లా ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఒక్క సూళ్ళూరుపేట తాలూకాలోనే పంపిణీ కావలసిన భూమి ఇంకా సుమారు 10 వేల ఎకరాలు ఉన్నదనీ, ఈ కార్యక్రమం త్వరగా జరగాలంటే బీదవారు తమంతట తాము ముందుకు రావాలని కలెక్టర్ అన్నారు.

బీదవారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరిచే నిమిత్తం ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం లక్ష్యమేనీ, దీనిద్వారా 5 ఎకరాల మెట్టగానీ రెండున్నర ఎకరాల మాగాణిభూమికానీ వారిలో ఒక్కొక్కరికీ లభ్యమవుతుందనీ తెలిపారు. ఈ భూమి పొందిన మూడు సంవత్సరాల వరకూ శిస్తు చెల్లించ నవసరం లేదు.

అందువల్ల తక్షణమే ఇంతవరకూ పంపిణీ కాని భూములను బీదవారు ఆక్రమించుకొని వాటి పాగుకు సమీపంలోని వారి సహాయం పొందమని కలెక్టర్ కోరారు.

శ్రీ తెన్నేటి 67 వ జన్మ దినోత్సవం

విజయవాడ అక్టోబర్ 4

ఆంధ్ర ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం 67 వ జన్మదినోత్సవం విశాఖపట్నం టౌన్‌హాల్లో 11 తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ. యల్ నరసయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది.

అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

పన్నుల మినహాయింపు

న్యూఢిల్లీ అక్టోబరు 4

న్యూఢిల్లీలో జరిగే అంతర్జాతీయ చిత్రోత్సవంలోను మద్రాసులోజరిగే చలనచిత్ర వారోత్సవంలోనూ ప్రదర్శించబడే చిత్రాలకు వినోదపు పన్ను మినహాయించాలని ఢిల్లీ పాలక సంస్థ, మద్రాసు ప్రభుత్వమూ నిర్ణయించాయి ఈ చలన చిత్రోత్సవం న్యూఢిల్లీలో అక్టోబరు 27 వ తేదీన మద్రాసులో నవంబరు 7 వ తేదీన ప్రారంభమవుతుంది

బొంబాయిలో చలన చిత్రోత్సవ ప్రదర్శనలు నవంబరు 10 వ తేదీన ప్రారంభమవుతాయి వారికి కూడా వినోదపు పన్ను మినహాయించారు.

కాలికట్‌లో మరోభూకంపం

కాలికట్ అక్టోబరు 4

గత పదిరోజులలో కాలికట్ పట్టణంలో ఇంతవరకు 7 సార్లు భూమి కంపించింది 7 సారిగా గతరాత్రి గం 12 25 లకు పెద్దశబ్దంతో రెండు సెకండులపాటు భూమికంపించింది ఇండ్ల కిటికీలు తలుపులు దడదడా కొట్టుకుంటూ నిద్రావస్థలో నున్న పట్టణ ప్రజలను భూకంపం భయాందోళనలో పడవేసింది

అల్జీరియాలో ఫ్రెంచి సేనలకు ముస్లిం ఆధిపత్యం

పారిస్ అక్టోబరు 4

అల్జీరియాలోని ఫ్రెంచి పదాతిదళానికి అహమ్మద్ రాపా అనే ముస్లింను సేనానిగా ఫ్రెంచి ప్రభుత్వం నేడు నియమించింది

మలయా వాణిజ్య మంత్రి రాక

న్యూఢిల్లీ అక్టోబరు 4

మలయా వాణిజ్య పరిశ్రమల మంత్రి ఇంచిమహమ్మద్ ఖలీల్ బిన్ జోహారీ అక్టోబరు 2 వ తేదీ ఉదయం న్యూఢిల్లీకి వచ్చారు ఆయన వెంట కొంత మంది అధికారులు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు కూడా వచ్చారు

కాంగ్రెస్ అధినేతలతో కేరళ నాయకుల చర్చలు

మధురై అక్టోబరు 4

కేరళ కాంగ్రెస్ వాయకులు శ్రీయుతులు శంకర్, గోవిందన్ నాయర్, ఛాకో ప్రభృతులు నేడు ప్రధాని నెహ్రూ లాల్‌బహదూర్ శాస్త్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారలతో కేరళ రాష్ట్ర వ్యవహారాలు చర్చించారు.

కేరళ కాంగ్రెస్ వర్గాలలో అధికమౌతున్న అనైక్యతపట్ల కాంగ్రెస్ అగ్రనాయకులు తమ ఆందోళన వ్యక్తపరిచారని తెలుస్తోంది

వివిధ భారతికి అయిదేళ్ళు

విదేశాలనుండి కూడా అభినందన ఉత్తరాలు

న్యూఢిల్లీ అక్టోబరు 4

ఆకాశవాణి జనరంజక కార్యక్రమం వివిధ భారతికి నిన్నటితో అయిదేళ్ళు నిండాయి ప్రజలకు వినోదం కల్పించే యీ కార్యక్రమం 1957 అక్టోబరు 8 వ తేదీన ప్రారంభించబడింది

నాలుగేళ్ళ స్వల్ప వ్యవధిలోనే వివిధ భారతి కార్యక్రమం ప్రజల ఆదరాభిమానాలు చూరగొంది మొదటే యీ కార్యక్రమం అదివారాలలోనూ వంతుగ రోజులలోనూ ఏడు గంటల పదిహేను నిముషాలోనూ వారంలో ఇతర రోజులలో అయిదు గంటలూ ప్రసారమయ్యేది ఆ కార్యక్రమం ప్రసార కాలాన్ని అదివారాలలోనూ, ఇతర సంతుగ రోజులలోనూ మొత్తం 10 గంటల 15 నిముషాలకూ వారంలో ఇతర రోజులలో తొమ్మిది గంటలకూ పొడిగించారు స్వదేశాలలో ఉంటున్న వారినుండేకాక విదేశాలలో నివసిస్తున్న వారినుండికూడా అభినందన ఉత్తరాలు వస్తున్నాయి ఈ ఉత్తరాలలో ప్రసారం అవుతున్న కార్యక్రమాలపై వ్యాఖ్యలు అమూల్యమైన సూచనలు ఉంటున్నాయి

ఆంధ్రలో కొబ్బరికాయల ఉత్పత్తి

హైదరాబాద్ అక్టోబరు 4

ఆంధ్రరాష్ట్రం సాలుకు 89 000 ల యెకరాల భూమిలో 380 000 000 ల కొబ్బరికాయలను ఉత్పత్తి చేసుంది అల్ ఇండియా కోయిర్ బోర్డు సమావేశంలో యీ విషయం యిక్కడ వెల్లడి చెయ్యబడింది తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలోనే 67 000 ల ఎకరాలు కొబ్బరి తోటలకు వినియోగింపబడుతున్నవి ఒక దానినొకటి అనుకొని ఉన్న యీ జంట జిల్లాల్లో విరివిగా కొబ్బరి తోటలుండడం వల్ల కొబ్బరి నార పరిశ్రమ కంతో సహకారం కొరిగిందని బోర్డు అధ్యక్షుడు శ్రీ పి వి యస్ శర్మ అన్నారు సింహళంలోలాగా యంత్రాల సహాయంతో కాళ్ళు తుడుచుకునే మెత్తలు నిట్టనిలువుగా గట్టిగా ఉండే పీచు లిప్పుడు తయారు చెయ్యడానికి ఒక కేంద్రాన్ని నిర్మించాలన్న ప్రభుత్వం ప్రతిపాదనను యీయన హర్షించారు

సమితిలో భారత ప్రతినిధి

బొంబాయి అక్టోబరు 4

సమితిలో భారత ప్రభుత్వ శాశ్వత ప్రతినిధిగా నియమితులైన శ్రీ జి పార్థసారథి గత రాత్రి యిక్కడ నుంచి లండన్ మీదుగా న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళారు

లోక సభాపతి

న్యూఢిల్లీ అక్టోబర్ 4

లండన్‌లో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాలొని లోక సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు

మేడ్చెల్‌లో జాతీయ పారిశుద్ధ్య దినం

సికిందరాబాద్, అక్టోబరు 4

మేడ్చెల్‌లో అక్టోబరు 2 వ జాతీయ పారిశుద్ధ్య దినం జరిపారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల బాలికల మధ్యమిక పాఠశాల విద్యార్థులు ఊరేగింపు జరిపారు గాంధీ విగ్రహం వద్ద శ్రీ యల్. జగదీశ్వరయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు.

జయపూర్ జనసంఘ విజయం

జైపూర్, అక్టోబరు 4

జయపూర్ ఉప్పెవల్ ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్షం జనసంఘం గెలిచింది 48 మంది సభ్యులుగల యీ మున్సిపాలిటీలో జనసంఘం 20 కాంగ్రెస్ 17 స్థానాలు గెల్చుకున్నాయి. జనసంఘ అభ్యర్థులపై గెల్చిన స్వతంత్రులు ముగురు. వీరిలో పోటీలనులేదరు స్వతంత్రుడు ఒకడు

రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జెపూర్ బెంచి రెండుసార్లు నిరసనగా మున్సిపాలిటీలోని అత్యధికులు రాజీనామా యివ్వగా అప్పట్లో ఆ మున్సిపాలిటీని రద్దుచేశారు అనంతరం ఇపుడు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ రెండవ పార్టీగా బయటపడింది

పంచాయతీ సభ్యుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

అక్టోబరు 8 9 తేదీలలో మద్రాస్‌లో జరిగే గ్రామ పంచాయతీ పంచాయితీ సంఘ సభ్యుల సమావేశానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు ఈ సమావేశంలో కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ విస్ కె. డే ప్రసంగిస్తారు

మౌలాలీ కుష్ఠురోగుల కేంద్రంలో పడకల పెంపు

హైదరాబాదు అక్టోబరు 4

కుష్ఠు రోగులకు పునరావాసం కల్పించే నిమిత్తం మౌలాలీ సమీపంలో మెహతాబ్‌బాగ్ విద్దనున్న కుష్ఠు రోగుల కేంద్రంలో 150 నుంచి 250 వరకూ పడకలు అధికం చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది

ఈ కేంద్రంలో రోగులకూ సిబ్బందికీ అదనపు వసతి సౌకర్యాలు కల్పించేటంత వరకూ పడకలు అధికంచేయడం సాధ్యపడదని నగర పురపాలక సంఘాధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఈ కేంద్రాన్ని నగర పురపాలక సంఘం నిర్వహిస్తున్నది

సాలార్‌జంగ్ ఎస్టేటుకు చెందిన అదైభవనంలో ప్రస్తుతం ఈ కేంద్రం నెలకొన్నది.

పోలీసుల గ్రామసేవా పథకం విస్తరణ

హైదరాబాద్ అక్టోబరు 4

సాంఘిక సేవలో పోలీసులకు అధిక అవకాశాలను కలిపించే నిమిత్తం పోలీసుల గ్రామసేవా పథకాన్ని అన్ని జిల్లాలకూ విస్తరించినట్లు తెలుస్తున్నది

ఇప్పటికే ఈ పథకం విశాఖపట్నం తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు, అనంతపూర్ కడప చిత్తూరు కర్నూలు, మెదక్ మహబూబ్‌నగర్, నిజామాబాద్ నల్గొండ అదిలాబాద్ కరీంనగర్ ఖమ్మం జిల్లాలలో అమలులో ఉన్నది.

సైఫాబాద్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

హైదరాబాదు, అక్టోబరు 4

సైఫాబాద్ శ్రీ సాయి సహకార గృహ నిర్మాణ సంఘానికి శ్రీ సయ్యద్ సుల్తాన్ - అధ్యక్షుడు శ్రీ కె. బాబూరావు - కార్యదర్శి శ్రీ ఓ ఎస్ సంజీవరావు ఉపాధ్యక్షుడు శ్రీ యం. ఎ. రహీమ్. సంయుక్త కార్యదర్శి శ్రీ హనన్ మొయినొద్దీన్ కోశాధికారులుగా ఎన్నికయారు

రుణాలకు దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబరు 4

మార్కెట్ నిర్మాణానికి గాను సత్యవేడు పంచాయతీ పరిధుల్నుండి, 10 వేల ఋణం కోరింది

చెంబళ్ళు భూమి కొనుగోలుకు పోమ్ పంచాయతీ రు. 2 వేలు మార్కెట్ నిర్మాణానికి తాడిపత్రి పురపాలక సంఘం రు 25 వేలు, గంబిరాంగడ రిజర్వాయరు పథకానికి విశాఖపటణ పురపాలక సంఘం లక్షరూపాయల ఋణాలనూ కోరాయి

సీతాఫలమండిలో గాంధీజీ జయంతి

హైదరాబాదు, అక్టోబరు 4

సీతాఫలమండి గ్రంథాలయం, నవ్యాంధ్రకళా కేంద్రం, బాలానంద కేంద్రం అధ్వర్యాన వాటి వాటి కార్యాలయాలలో గాంధీ జయంతి జరుపబడింది

ఉదయం సీతాఫలమండి గ్రంథాలయంలో శ్రీ ఎ. వి. దీక్షితులు (అధ్యక్షులు) నవ్యాంధ్ర కళా కేంద్రంలో శ్రీ కె ఆర్ వెంకటరత్నం (ఉపాధ్యక్షులు) బాపూజి చిత్రపటాలకు పుష్పగుచ్ఛాలను సమర్పించారు. కార్యదర్శి శ్రీ ఎం పి యస్ చలపతిరావు అతిథులను ఆహ్వానించిరి. బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు

సాయంకాలము నవ్యాంధ్ర కళా కేంద్రంలో శ్రీ ఎం. పి. అనంతబుచ్చన్న అధ్యక్షతన సభజరిగినది ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు గాంధీజీ తంగురించి ఆశయాల గురించి వివరించి ప్రతిఒక్కరు గాంధీజీ "సత్యాన్వేషణము"ను చదవాలన్నారు.

బొగ్గుల కుంటలో

హైదరాబాద్ అక్టోబర్ 4

గాంధీజీ బోధనలు ఆచరించవలసిన బాధ్యత యువకులదం వారిపై ఉన్నదని గాంధీ జయంతి ఉత్సవ సందర్భంగా బొగ్గులకుంటలో జరిగిన సభలో శ్రీ యం నర్సింలు తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు

వినోబా రాత్రి పాఠశాలలో జరిగిన ఈ ఉత్సవాన్ని శ్రీ జవారన హరి భజన మండలి రాత్రి పాఠశాలవారు నిర్వహించారు

పాఠశాల భజన మండలుల కార్యదర్శి శ్రీ డి తులసీదాస్ ప్రసంగించారు.

గాంధీజీకి ప్రియమైన గీతాలను శ్రీ శాస్త్రుల్ గానం చేశారు.

వరరాహిత్య ఆదర్శ సాధన దుర్గమం

(o)

విశ్వకర్మ ముఖ్య వార్షికోత్సవ సభలో శ్రీ జవ్వాది వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తాడేపల్లిగూడెం అక్టోబరు 4

పెనుగొండ నియోజక వర్గ శాసన సభ్యుడు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు అవంట గ్రామంలో గత ఆదివారంనాడు జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా విశ్వకర్మ సమాఖ్య మహాసభ అధ్యక్షుడు పీఠం నుండి ప్రసంగిస్తూ ఈ అణుయుగంలో కుల మత వర రాహిత్యాన్ని కాంక్షించి విశ్వశాంతి యోజిలాషి వైజ్ఞానిక మానవుని కాంక్ష అభినందనీయమే గాని ఆ మార్గం అదృష్టం సమాజం అందుకునే అర్హత అనతి దూరంలో కాన్పించుటలేదు" అని అన్నారు

కొప్పూరు రిజర్వుడు నియోజక వర శాసన సభ్యుడు శ్రీ తానేటి వీర రాఘవులు మహాసభ ప్రారంభించారు

తాడేపల్లిగూడెం తాలూకా పెంటపాడు మేజరు పంచాయతీ బోరు అధ్యక్షుడు శ్రీ బత్తా సూర్య ప్రకాశరావు ఫెడరేషన్ తరపున శ్రీ లక్ష్మయ్యనాయుడుకు సన్మాన పత్రాన్ని సమర్పించారు

శ్రీ జవ్వాది ఇలా ప్రసంగించారు

భారత జాతీయ చరిత్రనుగాని, అదిమ అర్వాచీన సాంప్రదాయాన్నిగాని మన పురాతన వాఙ్మయాన్నిగాని తిలకించినప్పుడు మానవుని ఏకరక్త బంధుత్వం వ్యక్తి విభజనార్థం గాని, కర్తవ్య నిర్వహణారంకాని జాతుర్వర్ణాలుగా విడిపోయినట్లు నిశిత మవుతుంది అందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను కులాలేర్పడాయి

"తర తమ భేదాలనుబట్టిగాని, అధికతనుబట్టిగాని, అవసరాన్నిబట్టిగాని అధికారాన్నిబట్టిగాని బ్రాహ్మణ క్షత్రియ కులాలలో రకరకాల బ్రాహ్మణులు, క్షత్రియత్వాలు ఏర్పడినట్లు కనుపిస్తాయి

బ్రాహ్మణజాతి మేధాశక్తిని బట్టి కాబోలు బ్రహ్మముఖమునుండి జనించినట్లు మన కర్మిష్ఠులు, అధ్యాత్మికులు పదా చెప్పడం వింటున్నాము సమాజంలో బ్రాహ్మణులనే పేరు మీద విడపోయిన యీ కులాన్ని పరిశీలించినట్లయితే అది మంచి బుద్ధికుశలత గల ముందుచూపు గల నియమ నిష్ఠాబద్ధమైన నాగరకమైన మేధావివర్గమునకే తప్పదు

ఈ బ్రాహ్మణ శబ్దానికి ముందు "విశ్వ" అనే శబ్దము చేర్చబడింది మనం బ్రహ్మను సృష్టికర్త అంటున్నాము అటులనే విశ్వబ్రాహ్మణుని కూడా సృష్టికర్తగా అన్నికులాలూ అవసరసందర్భాలలో వాడినట్లు చరిత్రపల్లవే సాక్ష్యాలు కనుపిస్తున్నాయి

"మయిసభను గురించే ఆలోచించినపుడు కీలుగుర్రం మహావేగంతో మన మనోపథంలో పరుగులు తీస్తున్నప్పుడు, అజంతా, ఎల్లోరా నాగార్జున శిల్ప కళా ఖండాలను శిథిలావస్థలో దర్శించునప్పుడు శిల్పాచార్యుల అసాధారణ ప్రజ్ఞ మన మానసికాకాశమున పద్మోల్లతలా మెరుస్తుంది ఈ విశిష్ట కళాసృష్టి అంతా విశ్వబ్రాహ్మణునిదే కదా!

కళాపోషణ లోపాలు

"కాలం కళ్ళెం తెంచుకొని పరుగులు తీస్తున్నది యంత్రనాగరికత గృహపరిశ్రమలనుచేతివనులనుదెబతీసింది, రాచరికాలు మారి ప్రజాస్వామ్యాలుగా పరివర్తించాయి కేంద్రీకృత ప్రభుత్వాధికారం వికేంద్రీకృతమై పోయింది, కళలపై గల దృష్టి అత్యావశ్యక నిత్య జీవితావసరాల మీనకు మళ్ళింది, తత్కారణంగా కళాభివృద్ధి కుంటుపడింది ఈ సమాజ మహాసంకట వేగంలో పరుగెత్తటానికి కళాకారునికి శక్తి జాలడం లేదు."

వ్యక్తి శ్రేయస్సు కంటె సమాజ శ్రేయస్సు బలీయమైనది, అటులనే వ్యక్తికోర్కెల కంటె సంఘ కోర్కెలకు బలమధికము అరికంగా వెనుకబడిన కులాల అభివృద్ధికి సంఘాలు దోహదకారులౌతాయి సంఘంలోని సంఘీయులెల్లరు తమ బాధ్యతల నెరింగి తమ అభివృద్ధికి తగిన అవకాశములు కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించడం సమంజసమూ సహేతుకమూ కూడాను. అప్పుడే మన ఆశయసిద్ధి కాక మానేర్పడుతుంది"

"ప్రభుత్వముపారి నుండి మీ సంఘశ్రేయస్సును కోరి మీరుచేయు కృషిలో తప్పక సంతోష పూర్వకముగా సహకరించగల వన్నాడు"

అఖిల భారత విశ్వకర్మ ముఖ్య కేంద్ర ప్రతినిధి శ్రీ నలబాటి సూర్యప్రకాశరావు సంఘ పరిస్థితులను సంఘం చేయవలసిన పనులను గురించి ప్రవులీకరించారు

శ్రీయుతులు నీలయ్య అల్లం నూకలరావు గొడవర్తి నాగయ్య చౌదరి వ్రాదేశ్ పెడరేషన్ కోశాధిపతి శ్రీ శివకోటి అప్పలాచారి ప్రభృతులు కూడా ప్రసంగించారు

మంత్రులపై "వృత్తిపన్ను"

హైదరాబాదు అక్టోబరు 4

కార్పొరేషన్‌వారు మంత్రుల వద్ద కూడా వృత్తిపన్ను వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ పన్నును గవర్నరుపై ఏ రీతునవిధించాలా అనికూడా పురపాలక సంఘంవారు ఆలోచిస్తున్నారట

నగరవిద్యార్థుల విజ్ఞానయాత్ర

హైదరాబాద్ అక్టోబరు 4

శ్రీ శివరాజ్ సహకారి నాయకత్వంలో వివేకవర్ధని కళాశాల విద్యార్థులు 38 మంది ఆగ్రా ఢిల్లీ బెంగాల్ జమ్ము కాశ్మీర్ చండీఘర్ సిమా బొంబాయిలలో విద్యావిషయక పర్యటన జరిపి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు

ఈ బృందం న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొని ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికిగాను వేయి రూపాయల చెక్కును బహూకరించారు.

తోకిట గ్రామంలో హరిజనులకు ఇండ్లు

రాష్ట్రప్రభుత్వంచే 3 ఎకరాల భూమి మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 4

చిన్నతోకిట గ్రామంలో హరిజనులకు ఇళ్లను నిర్మించి ఇచ్చే నిమిత్తం 30 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

సేవానిరతికి 84 మంది ఉపాధ్యాయులకు బహుమతి

ఆంధ్రలో ఐదుగురు గ్రహీతలు

న్యూఢిల్లీ, అక్టోబరు 4

సమాజానికి వంశంన నీయమైన సేవ చేసిన 84 మంది అధ్యాపకులకు 1961 అక్టోబరు 31 వ తేదీన ఇక్కడజరిగే ప్రత్యేక సన్మానసభలో జాతీయబహుమతులువంచి పెడతారు ఒక్కొక్కరికి ఒక్కొక్క యోగ్యతా పత్రం, రు 500 లు నగదు ఇస్తారు ఆ అధ్యాపకులలో 44 మంది ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులు, 40 మంది సెకండరీ పాఠశాలల అధ్యాపకులు. దేశంలోని అన్నిరాష్ట్రాల నుంచీ యూనియన్ ప్రాంతాల నుంచీ ఎంచుకోబడినవారి 1950లో యీ పథకం అమలులోకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకూ 174 మంది అధ్యాపకులకు బహుమతులు ఇచ్చారు వారిలో 94 మంది ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులూ 80 మంది సెకండరీ పాఠశాలల అధ్యాపకులూ వున్నారు.

బహుమతులు అందుకునే 84 మంది అధ్యాపకులలో నూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యీ క్రింది వారు గలరు:- ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులు- శ్రీ బన్నారీదాస్ సక్సేనా అధ్యాపకుడు వీరపురా హిందీవిద్యాలయ పురానాపూల్, హైదరాబాద్, శ్రీ మహమ్మద్ రధి అదిన్ సిదికి హెడ్మాష్టరు ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల బజార్ నూరుల్ ఉమ్రా హైదరాబాదు శ్రీ పట్నాయకుని నరసింహం హెడ్మాష్టరు జిలాపరిషత్ ప్రత్యేక హయ్యర్ ఎలిమెంటరీస్కూలు, రంగుడుబిల్లి విశాఖజిల్లా

సెకండరీ పాఠశాలల అధ్యాపకులు.

శ్రీ బాలాజిసింగ్ రాకూర్, హెడ్ మాస్టరు, గవర్నమెంటు మిడిల్ స్కూలు నాంపల్లి హైదరాబాదు శ్రీ ఎస్ సుందరమూర్తి అధ్యాపకుడు గవర్నమెంటు మిలిటరీ హైస్కూలు జగిత్యాల కరీంనగర్ జిలా

నిజామాబాదు సహకార చక్కెర ఫ్యాక్టరీ

(o)

నవంబరులో శ్రీ పాటిల్ చేతుల మీదుగా స్థాపన

హైదరాబాదు, అక్టోబరు 4

నిజామాబాదు సహకార చక్కెర ఫ్యాక్టరీకి వచ్చే మాసంలో కేంద్రఆహారమంత్రి శ్రీ యస్. కె పాటిల్ శంకుస్థాపన చేస్తారని తెలుస్తున్నది

శ్రీ బి శాయిరెడ్డి అధ్యక్షతన ఫ్యాక్టరీ డైరెక్టర్లు సమావేశమై శంకుస్థాపన కార్యక్రమాన్ని గూర్చి చర్చించారు

చెరకు ఉత్పత్తిదారుల నుండి అదనంగా రు 3 లక్షల వాటా ధనాన్ని సమకూరుతుందని ఆశిస్తున్నారు

భవననిర్మాణానికి అవసరమయ్యే కలప మొదలైన వస్తువులు సమకూర్చారు దీనికిగాను 1200 టన్నుల సిమెంటు భారత ప్రభుత్వం కేటాయించింది

ఈ ఫ్యాక్టరీ నిర్మాణంలో భూసేకరణ మంజూరుకోసం జిలా కలెక్టరుతో డైరెక్టరుల ఉపసంఘం సంప్రదిస్తుంది

1962 63 సంవత్సరంలో ఈ ఫ్యాక్టరీ పనిప్రారంభిస్తుందని ఉద్దేశంతో అదనంగా 1 0 వేల ఎకరాలలో రైతులు చెరకు ఉత్పత్తి చేస్తున్నారు భూసేకరణ మంజూరులో జాప్యంజరిగితే ఫ్యాక్టరీ నిర్మాణానికి తద్వారా పని ప్రారంభానికి విఘాతంకలిగి రైతులకు తీవ్రనష్టం వాటిలే ప్రమాదం ఉన్నది

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి పారిశ్రామిక అరిక సహాయ సంస్థనుంచి రు 90 లక్షలు జీవితభీమా సంస్థనుంచి రు 20 లక్షలు ఋణాలకు ఒప్పందం జరుగుతున్నది

నిజాం చక్కెర ఫ్యాక్టరీ మాజీ పర్చేజ్ ఆఫీసరు శ్రీ రామగోపాల రెడ్డి శ్రీ పటాభిరామయ్య లను డైరెక్టరుగా కో ఆప్ చేసుకున్నారు

శ్రీ కృష్ణమీనన్ అస్వస్థత

వైద్యపరీక్షకు డాక్టరు బాలిగా పయనం

బొంబాయి అక్టోబరు 4

తలలోరక్తంగడకట్టిన కారణంగా భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ న్యూయార్కులో అస్వస్థులుగా ఉన్నారు వారిని వ్యక్తిగతంగా పరీక్షించే నిమిత్తం ప్రముఖ డాక్టరు ఎ వి బాలిగ రేపు రాత్రికి న్యూయార్కు బయలుదేరుతారు.

సింహళంలో లతమిళ నాయకు విడుదల

కొలంబో అక్టోబరు 4

సింహళంలో ఇటీవల నడచిన తమిళ భాషా ఉద్యమం సందర్భంగా అరెస్టు చేయబడిన ఫెడరల్ పార్టీపార్లమెంటుసభ్యులమంచారిఅధిపానవర్గానికి చెందిన మరో యిరువురు నాయకులను విడుదల చేయడానికి సింహళ ప్రభుత్వం నేడు నిశ్చయించింది బతే ఫెడరల్ పార్టీపై విధించిన నిషేధాన్ని తొలగించినట్టు మాత్రం ప్రభుత్వం యింకా నిర్దిష్టంగా ప్రకటించలేదు కాబట్టి మరికొంత కాలం పాటు ఆ నిషేధం అమలులో ఉండగలదనే తలంచబడుతున్నది

అక్టోబర్ 8 వ వారంలో జరుగనున్న పెనెల్ ఎన్నికలలో యథేచ్ఛగా పాలొనే అవకాశం ఫెడరల్ పార్టికి కల్పించబడుతుందని ప్రధాని శ్రీమతి సిరిమావో గత రాత్రి పార్లమెంటులో ప్రకటించారు

రాజ్యాంగచర్చల బహిష్కరణ

కెన్యాజాతీయ పక్షంనిరయం

నైరోబి అక్టోబరు 4

రాజ్యాంగసవరణలకు సంబంధించిన చర్చలలోనుంచి తప్పుకోవాలని కెన్యాజాతీయ పక్షం నేడిక్కడ నిర్ణయించింది

ప్రధాన కెన్యాజాతీయ పక్షాలు రెంటితో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేసే విషయమై గవర్నర్ పార్టీక్ చర్చలు ప్రారంభించారు కానీ యీ సంభాషణలలో పాలొనేందుకు జాతీయ పక్షం యిష్టపడక బహిష్కరించుటకే నిర్ణయించింది.

వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం

రైల్వేమంత్రికి విజ్ఞప్తి

సికిందరాబాద్ అక్టోబరు 4

శ్రీ అన్నం విశ్వనాథరావు మరికొందరు సానిక కాంగ్రెస్ సభ్యులు మొన్నటిరోజుపేట విమానాశ్రయంలో రైల్వే మంత్రి జగజీవన్‌రాంను కలుసుకొని ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని విన్నవించారు. కొందరు హరిజన నాయకులు కూడా రైల్వేమంత్రిని కలిశారు

పోలండ్ ఆర్థిక సహాయంతో నూతన యంత్రపరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి పార్లిగాటూల్స్ కార్పొరేషన్ ప్రతినిధులు వార్సా జవాపెకాప్ సంస్థ ప్రతినిధులు అర్థిక సహాయ ఒప్పందంపై సంతకాలు చేస్తున్న చిత్రం

శ్రీ శక్తి మిల్స్ లిమిటెడ్

నాణ్యతకు ప్రఖ్యాతిచెందిన కంపెనీ వారి ప్రకటన

దసరా, దీపావళి పండుగలకు ప్రజల సదుపాయానికై

మిలు రేటుసరి సూటింగు వస్త్రాలు లభింప చేస్తున్నారు.

★ శక్తి శిల్కు సూటింగులు ★ 17 లాటను డెక్కాన్ లైక్ నమూనాలు — పక్కా రంగులు

★ రేయాన్ మరియు 100% టెరిలిన్

అక్టోబరు 5 నుండి నవంబరు 9 వరకూ.

★ ప్రియశాల ★

విజయా సేల్స్ ఎంపోరియమ్

కపూర్‌చంద్ బిల్డింగ్ సుల్తాన్ బజార్ హైదరాబాద్ (ఫోను 5427)

జమురుద్‌మహల్ ఎస్టేట్ అబిడ్ రోడు. హైదరాబాద్ (ఫోను: 85434)

Shakti Silks

సూటింగులు

* బ్రైడ్ గ్రూమ్
* ఇంటర్నేషనల్
* ఫ్రీ డెమండ్
* హ్యాపి మ్యారేజ్
* లక్కీ స్టార్
* ఇంటర్నేషనల్ లక్కీ స్టార్
* మీట్-ఎట్-కార్నర్
* యువర్ ఛాయిస్

(రేయాన్-నైలాన్ సూటింగ్)

Shakti Silks

సూటింగులు

* కనడోన్
* హెవి పార్క్‌స్కిన్ 999
* మిల్కీ స్టార్
* సెవన్ స్టార్
* జాన్ సూటింగ్స్
* న్యూ మిల్కీ స్టార్
* చెక్ సూటింగ్
* యాసిటేట్ టెరిలిన్
* 100% టెరిలిన్ సూటింగ్

: టోకు వ్యాపార వివరాలకు :

ఓం ట్రేడింగ్ ఏజన్సీస్, ఘాన్‌బజార్ (హైకోర్టు ఎదుట) హైదరాబాదు అని వ్రాయండి.

ఆకాశవాణి

శుక్రవారం

6-10-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6.35 భక్తి రంజని: 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 వి ఎస్. అనంతరావు: వీణ 7.40 గాంధీ మార్గము 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8.45 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12.10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 స్త్రీలకు (హిందీ) 1.30 భీమ్‌పలాసీ; లయాల్ 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాద్ బి వలె 2.10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాద్ బి వలె 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక వ్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో కార్యక్రమము ఖవ్వాలి 7.00 తెలుగులో వార్తలు 7.15 గాంధీ మార్గ్ 7.3 కరాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 9.00 ఆంగ్ల వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.30 భూతదయ రూపకము గచన వి సహజానంద 9.45 సుగమ్ సంగీత్ భజన్ గీత్ 10.00 బనారాజ్ రాజగుడు; ఖయాల్ తుమ్రీ 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 8.30* హైదరాబాదు ఎ వలె 8.45 ప్రసారసమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11.40 హైదరాబాదు ఎ వలె 12.10 గానలహరి 12.30 హైదరాబాదు ఎ వలె 1.00 వి ఎస్ అనంతరావు: వీణ 1.30 హైదరాబాదు ఎ వలె 2.00 రేడియో సంగీతగోష్ఠి 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00* హైదరాబాదు ఎ వలె 6.15 గ్రామస్థులకార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము గాంధీ మహాపితాలు చేయంగలతిప్పపాలు 7.30 హైదరాబాదు ఎ వలె 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 నృత్యసంగీతం (విజయవాడనుండి రిలే) 9.30 హైదరాబాదు ఎ వలె 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 శుభోదయం 6.35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6.55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ వలె 7.40 గాంధి మార్గము 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు, 8.30 ప్రసార సమాప్తి

మ॥ 11.30 రాష్ట్రగానము 11.40 మాధ్యమిక పాఠశాలలకు 12.10 సుగమ్ సంగీత్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 టి పి హెచ్ కృష్ణమాచార్యులు వయొలిన్ 1.30 యుగళ గీత మాధురి 1.50 తెలుగులో వార్తలు, 2.00 ప్రసార సమాప్తి

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థులకార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 కరాటక సంగీత కచేరి (మద్రాసునుండి రిలే) 9.00 ఆంగ్లమున వార్తలు. 9.15 నాట్యసంగీతం 9.30 వాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 9.45 టి పి హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్. 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

బుధవారం, 4-10-1961

100 కిలోగ్రాముల తూకంలో

వన్నబియ్యం	67-00	78.00
ముతక బి॥	55.00	57.00
అక్కుళ్ళు	56.00	61.00
19 నెంబరు బి॥	57.00	60.00
గాట్టు	50.00	52.00
24 నెం. బి॥	67.00	68.00
యస్.కె.కె. బి॥	65.00	67.00
సుమ బి॥	60.00	61.00
కె 12	64.00	65.00
డి బి.	61.00	61.50
తెల్ల జొన్నలు	85.00	89.00
వర్షీ జొన్నలు	29.50	85.50
పచ్చ జొ॥	26.50	28.50
పెసలు	114.00	120.00
కందులు	43.00	45.00
ఎర్ర కందులు	86.00	87.00
పెసలు	86.00	88.50
మినుములు	47.50	49.50
లంకలు	—	—
పెసగలు	44.00	48.00
ఉలవలు	32.00	38.00
బెల్లం	25.00	36.00
మిర్చి	[illegible]	48.00
చింతపండు	75.00	100.00
ఉలిగడ్డ	44.00	54.00
గోధుమ	55.00	60.00
ఎర్రగోధుమ	50-00	55-00
మక్క గోధుమ	59.00	60.00
కుసుమలు	41.00	44.00
నువ్వులు	100.00	112.00
ఇలాచివలుకు కొ॥	60.00	70.00
,, పాతది	75.00	62.00
,, పెద్దది	114.00	115.00
అముదాలు	66.00	66.00
పత్తిగింజలు	29.00	34.00
మానె 10 కి.గ్రా.	19.50	19.50
పెద కందిపప్పు	60.00	61.00
చిన్నకందిపప్పు	52.00	52.50
మినప పప్పు	70.00	71.00
పెసరపప్పు	53.00	54.00
పెసగ పప్పు	47.00	53.00
శనగపప్పు	49.50	51.00
లంకపప్పు కొత్తది	40.00	41.00
దనియాలు కొ॥	64.00	66.00
ఇలాచికాయ	40.00	50.00

దిబ్బపాడు భూమయ్య పారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

డిసెంబర్ బజార్

(ఫోన్: 5260)

తేజాపు బంగారం	145-00
కిసాన్ మార్కు బిళ్ళ	145.25
వెండి వంద తులాలకు	287-50
,, తు 1 కి	2-40
నవరత్న	95.00

వర్షపునీటిలో రేడియో ధార్మిక కణాలు

దక్షిణ కొరియా అణుపరిశోధన సంస్థ హెచ్చరిక

సియోల్, అక్టోబర్ 4

వర్షపు నీటిలో రేడియో ధార్మిక కణాలు అధికంగా ఉన్నాయనీ, అందువల్ల ఆ నీటిని త్రాగకూడదనీ దక్షిణ కొరియా అణు పరిశోధన సంస్థ వారు ప్రజలను హెచ్చరించారు.

నదీజలాల వివాదం:

రాష్ట్రాల ప్రతినిధులతో గుల్హాతీ సంప్రదింపు చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 4

కృష్ణా, గోదావరీ నదులలో లభ్యమయ్యే నీరు గురించి తాము కృషిచేకరించిన సమాచారంపై గులాతీ కమీషన్ మెమోరాండమ్, ఆంధ్ర, మద్రాసు, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాల ప్రతినిధులతో నిన్న చర్చలు ప్రారంభించింది.

అధికారుల స్థాయిలో కొనసాగుతున్న ఈ చర్చలు భారం పది రోజుల వరకు కొనసాగుతాయి. అనంతరం కమిషన్‌వారు ఈ ఉభయ నదీ ప్రాంతాలలో ఇప్పుడున్న ముందు నిర్మించ దలపెట్టిన పాజెక్టు స్థలాలను స్వయంగా పరిశీలిస్తారు.

ఢిల్లీ చర్చల సమయంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు కమిషన్ సేకరించిన సమాచారాన్నంతా అందజేయగలరని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా సమర్పించిన సమాచారాన్ని కూడా అందజేయగలరని తెలుస్తున్నది.

రాష్ట్రాల తరపున పబ్లిక్ వర్క్సు శాఖల కార్యదర్శులు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు సలహాదారు ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

మాక్మిలన్ ఆహ్వానానికి శ్రీ నెహ్రూ అంగీకారం

న్యూఢిల్లీ అక్టోబర్ 4

వచ్చే నెలారంభంలో అమెరికా వెడుతున్న సమయంలో దారిలో లండన్‌లో ఆగి తమతో చర్చలు జరపాలని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ పంపిన ఆహ్వానాన్ని ప్రధాని నెహ్రూ అంగీకరించారు. శ్రీ నెహ్రూ నవంబర్ 5 వతేదీన లండన్ వెళుతుంటారు. 6 వ తేదీ వాడు మాక్మిలన్‌తో చర్చలు జరుపుతారు. అమర్నాడు వాషింగ్టన్ వెళ్తారు.

భట్టాచారి అపహరణ

ఉదంతం బెంగాలీ కౌన్సిల్‌లో మంత్రి వివరణ

కలకత్తా అక్టోబరు 4

లెఫ్టినెంట్ కల్నల్ భట్టాచారిని భారత భూభాగంలోనుంచి పాక్ సైనికులు ఎలా ఎత్తుకొని పోయినది పశ్చిమ బెంగాల్ హోం, పోలీసు శాఖలమంత్రి శ్రీ భళిపాద ముఖర్జీ నేడు కౌన్సిలులో వివరించారు.

స్వతంత్రప్రభుత్వం శ్రీ ఎస్. ఎస్. సాహ్యాల్ తీసుకొనివచ్చిన తీర్మానాన్ని పరిష్కరించుకొని ఒక ప్రకటన చేస్తున్న మంత్రి ఏప్రిల్ 4 వ తేదీనాడు భట్టాచారి మరో కేంద్ర ప్రభుత్వాధికారి పూర్తిగా భారత భూభాగంలోనే ఖండగా పాకిస్తానీ సైనికులు హఠాత్తుగా వెదురు పొదలలోనుంచి బయటికివచ్చి వివక్షణా రహితంగా కాల్పులు జరపటం ప్రారంభించారని అన్నారు. వారు ఆధునిక ఆయుధాలను ఉపయోగించినట్లుకూడా తెలుస్తున్నది. కల్నల్ భట్టాచారిపంట వున్న భారత ప్రభుత్వాధికారి శ్రీ పి యస్ ఘోష్ సన్నగా ఉన్న కారణంగా పాకిస్తానీ సైనికులు వారిని తరిమి నప్పుడు అయన సులభంగా పారిపోగలిగాడు. పాకిస్తానీలు శ్రీ ఘోష్‌ను వెంటాడటం మానివేసి దెబ్బతాకి పడివున్న కల్నల్ భట్టాచారిని ఈడ్చుకొని పాక్ భూభాగంలోకి తీసుకొని వెళ్ళారు.

వాణిజ్యమండలి వార్షిక సమావేశం

రాజమండ్రి అక్టోబరు 4

రాజమండ్రి వాణిజ్యమండలి వారికి సమావేశం అధ్యక్షులైన శ్రీ జీవితరామమోహనరావు అధ్యక్షతను వారి కార్యాలయంలో ఇటీవల జరిగింది. యీ క్రింది కార్యనిర్వాహకులు రాబోవు సంవత్సరానికు ఎన్నికైనారు. శ్రీ జీవిత రామమోహనరావు (అధ్యక్షులు) శ్రీ సిలే సంఖత్కుమార్ జాంగ్ - శ్రీ దొంతిల శాస్త్రారావు (ఉపాధ్యక్షులు) శ్రీ ఎస్ సత్యానందం (కార్యదర్శి) శ్రీ టి సత్యారావు (సహకార్యదర్శి) శ్రీ పాదరి కృష్ణమూర్తి (కోశాధికారి)

సమితి అధ్యక్షానికి అఖిల బెర్లిన్ ప్రభుత్వం

కెనడా సూచన

న్యూయార్కు అక్టోబరు 3

సమితి అధ్యక్షానికి బెర్లిన్‌లో అంతర్జాతీయ అఖిల బెర్లిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కెనడా ప్రతినిధి నేడు సమితిలో సూచించారు. జర్మనీ సమస్యకు పరిష్కారంగా అయిన పై సూచన చేశారు.

బెర్లిన్ సమస్యకు మూడు పరిష్కార మార్గాలను కెనడా విదేశాంగ మంత్రి శ్రీ హెవార్డ్ గ్రీన్ సూచించారు.

పిడుగుపాటు వల్ల స్త్రీ మృతి

నాగపూర్‌లో దుర్ఘటన

నాగపూర్ అక్టోబరు 4

నాగపూర్ నగరంలో నేడు పలు చోట పిడుగులు పడాయి. పిడుగుపాటుకు ఒక స్త్రీ మరణించింది. మరొక వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఒక ఇల్లు తగులబడిపోయింది.

ఆర్థిక ప్రగతికై కలసికట్టుగా కృషి

కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్బోధ

మధురై, అక్టోబర్ 4

దేశంలో తలెత్తిన విచ్ఛిన్నకర శక్తులకువ్యతిరేకంగా పోరాటం సలుపమనీ దేశం ఆర్థిక ప్రగతి సాధనకు కలిసి కట్టుగా కృషి చేయమనీ కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

తుంకుమ్ మైదానంలో కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేస్తూ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా విజ్ఞప్తి చేశారు.

"ప్రత్యేక ద్రవిడ వాదును విరాటు చేయమని తమిళనాడులో కొంతమంది అందోళన చేస్తున్నారు. భద్రత దృష్ట్యా, ఆర్థిక వ్యవహారాల దృష్ట్యా చూసినా 45 వేల చదరపు మైళ్ళ వైశాల్యం కల్గిన తమిళనాడు ప్రత్యేక మనుగడను సాగించజాలదు.

ప్రత్యేక ద్రవిడవాదు కావాలని ఉద్యమం సాగిస్తున్న వారు పొరుగు రాష్ట్రాల వారి కోర్కెకూడా అదేనని అంటున్నారు. అదేమిటో వారు అర్థం కావడంలేదు. ఆంధ్ర కర్నాటక కేరళలలోని వారెవ్వరూ ద్రవిడనాడు కావాలని కోరడం లేదు," అని అయన అన్నారు.

జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశం

సహాయక విరాళ పథకానికి ఆమోదం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 3

శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన జరిగిన మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ నాలవ స్థాయీ సంఘ సమావేశంలో 1961-62 సంవత్సర సహాయక విరాళ పథకాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు పుస్తకాల సరఫరా, మధ్యాహ్న భోజన పథకం, కుటీర పరిశ్రమలు, మంచినీటి బావుల కమ్యూనిటీ పోల్సు, నిర్మాణాలకు గాను ఈ పథకం క్రింద రు. 72 వేలు కేటాయించారు.

మంజూరైన సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఎక్కౌంటెంటుల పదవులను కల్పించాలని జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ కె కొండారెడ్డి సూచించారు.

స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి వసతిగృహాల నిర్మాణానికి కుటీర పరిశ్రమల అభివృద్ధికి బావుల త్రవ్వకానికి, విద్యాసౌకర్యాల వైద్య సహాయాల అభివృద్ధి పనులకు గాను వివిధ బాబులకు 150 వేలు కేటాయించే అధికారాన్ని పరిషత్ అధ్యక్షునికి దత్తం చేశారు.

అమంగల్ చమురు గింజల సారి కొనుగోలు పథకాల సంఘానికి పదిలక్షల రూపాయలు మంజూరు చేశారు.

పత్రికా విలేకరుల సమావేశం

న్యూయార్కు అక్టోబరు 4

నేటి సాయంత్రం 7-30 గంటలకు సమితి నిర్వహించిన సమావేశం తరువాత పత్రికా విలేకరులతో లిబ్యా, చైనా, రుమేనియా, భారతదేశాల ప్రతినిధులు వ్యవహరించారు.

Edited and published by K. R. Nandagopal, L.M.E.E for Proprietors at the "Deccan Chronicle Press" 36, Sarojini Devi Road, Secunderabad and printed by K. R. Pattabiram, B.A.

ఎన్నికల దృష్ట్యా విభేదాలు విస్మరించి ఏకంకావాలి

ఎ.ఐ.సి.సి. సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

మదురై, అక్టోబర్ 4

సాధారణ ఎన్నికలు త్వరలోనే రానున్నవి గనుక కాంగ్రెస్ వారు అంతా తమ అంతరంగ విభేదాలను స్వస్తిచెప్పి, సంఘటితంగా వ్యవహరించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడ జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఎ ఐ సి సి సమావేశం నేటి ఉదయం 10-15 గంటలకు ఇక్కడ ప్రారంభమైంది.

ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో కాంగ్రెస్ వాదులు విభేదాలన్నిటినీ విస్మరించి సంఘం ఐక్యతను సాధించటం పార్టీదాయకంగా ఉన్నదని అంటూ శ్రీ సంజీవరెడ్డి ఇతర రాష్ట్రాల వారు ఈ రెండు రాష్ట్రాలను ఆదర్శంగా గైకొనాలని ఉద్బోధించారు.

కాంగ్రెస్ వాదులలో అభిప్రాయ భేదాలున్నాయన్న విషయం తమకు తెలుసునని శ్రీ రెడ్డి అన్నారు. చిన్న చిన్న విభేదాలపట్ల తమకు అందోళన ఏమీ లేదన్నారు. అవసరం వచ్చినప్పుడు కాంగ్రెస్ వాదులు తదనుగుణ్యంగా వ్యవహరించగలరన్న విషయంకూడా తమకు తెలుసునని అయన అన్నారు. విభేదాలు అనేవి ఏమైనా ఉన్నటయితే వాటినిపరిష్కరించుకోటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయవలసిన సమయం ఇదేనని అయన అన్నారు.

ఇతర పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాల కోసం, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికల కోసం ఎదురు చూస్తున్నాయని "మన లోపాలవల్ల, బలహీనతల వల్ల" లాభపడాలని చూస్తున్నారని శ్రీ రెడ్డి అన్నారు. అందువల్ల కాంగ్రెస్ వాదులంతా సంఘటితంగా వ్యవహరించటం మరింత అవసరమైనదని అలా చేసి నప్పుడే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించటానికి అవకాశం ఉంటుందని అన్నారు.

ఎన్నికల దృష్ట్యా కాక ఇతర విధాలకూడా వచ్చే కొన్ని నెలలు సంక్షుభితమైన రోజులుగా ఉండగలవని అయన అన్నారు. మన దేశం జాగ్రత్తగా అవగాహనతో అవగాహనతో ఉండవలసిన పరిస్థితులు ఉండవలసి ఉంటుందని అని అన్నారాయన.

జాతీయ సమైక్యతా సమస్య

ఆరంభంలో శ్రీ సంజీవరెడ్డి జాతీయసమైక్యతను సాధించటానికి గాను దుర్గాపూర్ ఎ. ఐ. సి. సి. సమావేశం గైకొన్న నిర్ణయాలను గురించి వివరించారు. పారిశ్రమించిన ఆ పనిని పరిపూర్తి చేయటానికి ఇటీవల ఢిల్లీలో అఖిలభారత జాతీయ సమైక్యతా సదస్సును ఏర్పాటు చేసినది. సమైక్యతా ఉపసంఘాన్ని నియమించటంలో కాంగ్రెస్ వారి లక్ష్యం ఈ విధంగా నెరవేరినది. సత్ఫలితాలు కూడా వచ్చాయి.

కాంగ్రెస్ సమైక్యతా సంఘం కారణంగా జరిగిన ఢిల్లీ సమావేశం నిర్ణయాలను ఎ ఐ సి సి జాగ్రత్తగా పరిశీలించి వాటికి ఆమోదించి అమలు పరచవలసి ఉంటుంది. ఇందుకోసం కాంగ్రెస్ వాదులంతా సమైక్యమై దృఢ సంకల్పంతో కృషిచేయవలసి ఉంటుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తూర్పు జర్మనీనుంచి 55 కుటుంబాల పరారీ

డూడర్‌సాడ్ అక్టోబరు 4

తూర్పు జర్మనీనుంచి పశ్చిమ జర్మనీకి 55 మంది తప్పించుకు పారిపోయినట్లు పశ్చిమ జర్మనీ పోలీసు అధికారులద్వారా తెలుస్తున్నది.

నేడే చూడండి! నేడే చూడండి!

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతినివాసం

(సరికొత్త కాపీ)

నాగేశ్వరరావు రేలంగి కాంతారావు

రాజసులోచన, దేవిక ఇత్యాదులు

అలంకార్ ఎఱిందరాబాద్

రేపు 9.45కు మ్యాట్నీతో ప్రారంభం

అశోక్ హైదరాబాద్

ఆటల సమయాలు 6-00 9 30

రాజశ్రీరిలీజ్

నేడే 3 గంటలకు

మ్యాట్నీతో విడుదల!



నిర్మాతలు: కె.సత్యనారాయణ. డి.శ్రీరామమూర్తి శ్రీఫిలిమ్సు

ప్యాలెస్- హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్ రామాటాకీస్-వరంగల్

ఆటల సమయాలు: 3-00, 6-30, 9 30

—శ్రీ ఫిలిమ్సు విడుదల

శుభాకాంక్షలు

విశ్వ భారతి

శ్రోత లందరికీ శుభాకాంక్షలు

1961 అక్టోబరు 3వ తేదీనాడు

ఆల్ ఇండియా రేడియో

లలిత సంగీత కార్యక్రమం

విశ్వ భారతి తన సేవలో

పదవ సంవత్సరంలో ప్రవేశించబోతుంది.

విశ్వ కేంద్రాల కార్యక్రమ వివరాలకు

ఆల్ ఇండియా రేడియో ప్రచురించే

ఈ క్రింది కార్యక్రమ సంచికలను చూడండి.

ఆకాశవాణి (ఆంగ్లము)

సారంగ్ (హిందీ) ఆవాజ్ (ఉర్దూ)

సేతార్ జగత్ (బెంగాలీ)

నదోవాచి (గుజరాతీ)

వాణి (తెలుగు) వానొలి (తమిళం)

ఆకాశి (అస్సామీ)

DA-41/289